కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
బుధవారం 5, జులై 2023 16 పేజీలు

## తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య

కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2 లో..

# ఉత్పత్తి లక్ష్య సాధనలో ఈ మూడు నెలలే కీలకం

రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

14.67 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి

జిఎంలకు సింగరేణి సిఅండ్ఎండి దిశా నిర్దేశం

2వ పేజీలో...















# ఉత్పత్తి లక్ష్య సాధనలో ఈ మూడు నెలలకే కీలకం

మొదటి పేజి తురువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 75 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలంటే ఈ మూడు నెలలు అతి కీలకమని, వర్షాకాలంలో ఓపెన్ కాస్టుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలను ఇప్పటి నుంచే చేపట్టాలని సింగరేణి సిఅండ్ ఎండి ఎన్.శ్రీదర్ అన్ని ఏరియాల జిఎంలను ఆదేశించారు. ఈ మూడు నెలల్లో రోజుకు 2లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. గత ఏడాది చరిత్రలో ఎన్నడూ లేనంతగా భారీ వర్షాలు కురవడం వల్ల రెండో త్రైమాసికంలో అతి తక్కువ బొగ్గు ఉత్పత్తి జరిగిందని, ఈ ఏడాది జులైలో కొంత వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఉత్పత్తి సాఫీగా జరిగేలా చూడాలని అన్నారు. ఒక వేళ వర్షాలు కురిసినప్పటికీ ఓపెన్ కాస్టు గనుల్లో నీటి నిల్వ వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లకగకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే భారీ ఒపపులు, గనుల వద్ద ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు తోడిపోయాలని సూచించారు. అలాగే వర్షాల వల్ల ఓపెన్ కాస్టు గనుల్లో రవాణాకు ఆటంకం లేకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్ట పరుస్తూ నిర్వహించాలనని అన్నారు. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిపై వర్షాల ప్రభావం ఉండదు కనుక ఎక్కువ ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా అడ్రియాల లాంగ్




వాల్ ప్రాజెక్ట్ నుంచి రోజుకు సగటున 7వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పతి్త సాధించాలని ఆయన ఆదేశించారు. పలు ఓపెన్ కాస్టు గనులకు సంబంధించి ఓబి కాంట్రాక్టులను ఇప్పటికే పూర్తి చేశామని, ఏరియాలో జిఎంల నిర్దేశిత లక్ష్యాల మేరకు ఓబి తొలగించేందుకు ఏజెన్సీల పని తీరును పర్యవేక్షించాలని, అన్నారు. రానున్న వర్షాకాలంలో రోజుకు సగటున కనీసం 14.67లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని తీయాలని స్పష్టం చేశారు. జులై నెలలో రోజూఐ వారీగా వివిధ ఏరియాలో సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలను ఆయన నిర్దేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిఅండ్ఎండితోపాటు డైరెక్టర్లు ఎన్.బలరాం, ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్ రెడ్డితోపాటు పలువురు కార్పొరేట్, వివిధవిభాగాల జిఎంలు పాల్గొనగా, ఆర్జీ 1 నుంచి జిఎం చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికీ పోడు భూములు అందజేస్తాం

### త్వరలో రెండవ విడత పట్టాల పంపిణీ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో పోడు భూములకు సంబంధించిన అర్హులైన 15 మంది గిరిజన రైతులకు 19.22 ఎకరాల విస్తీర్ణంకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో చేశామని పేర్కొన్నారు. అలాగే అర్హులైన గిరిజనులకు భూమి పట్టాలను అందజేస్తామన్నారు. ఈ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు, రైతులు ఎంతో అభివృద్ధి చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే



డా. సంజయ్‌కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, జిల్లా అటవీ అధికారి, ఆర్డీవోలు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు కోసం క్యాంపెనింగ్ చేసినట్లు విద్యార్థుల కోసం చేయలేమా: కలెక్టర్

### - మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** మండలంలో ఆకస్మిక తనిఖీలు చేటప్టిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బందనకల్ గ్రామంలోని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో గతంలో ఉన్న విద్యార్థుల సంఖ్య ఎంత, ఇప్పుడున్న సంఖ్య ఎంత అని ప్రధానోపాధ్యాయులను అడుగగా విద్యార్థులంతా గురుకులాలకు, మోడల్ స్కూల్‌కు వెళ్లడం వల్ల గతంలో కంటే కొంత సంఖ్య తగ్గిందని ప్రధానోపాధ్యాయులు సమాధానం ఇవ్వగా, కలెక్టర్ మాట్లాడుతూ గురుకులంలోనైనా, మోడల్ స్కూల్‌లోనైనా పరిమితికి లోబడి సీట్లు ఉంటాయి కాబట్టి ఇక్కడ సంఖ్య తగ్గే ఆస్కారం ఉండదని, 18 సంవత్సరాలు నిండిన ఓటరు కోసం ఓటు హక్కు కల్పించడానికి ఏ విధంగా క్యాంపెనింగ్ చేస్తామో, కష్టపడుతామో అదేవిధంగా అంగన్‌వాడీకి, అంగన్‌వాడీ నుంచి ప్రైమరీ స్కూల్‌కు, ప్రైమరీ స్కూల్ నుంచి హైస్కూల్‌కు విద్యార్థులను చేర్చడంలో ప్రజాప్రతినిధుల సహకారంతో ఉపాధ్యాయులు కొంత కష్టపడాల్సిన అవసరం ఉందని, మీరు హార్డ్ వర్క్ చేయాలని, ప్రభుత్వ స్కూళ్లల్లో సంఖ్య తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కోడి గుడ్డు ధర పెరిగిందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు మానేశారని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వెంటనే విద్యార్థులకు పౌష్టికాహారమైన కోడిగుడ్డును అందించని వారిపై చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం ఖచ్చితంగా విద్యార్థులకు భోజనాన్ని అందించేలా చూడాలని డిఈవోకు సూచించారు. పాఠశాలలో నీటి సమస్య ఉందని, బోరు మంజూరు చేయాలని ఎంపిపి శరత్ రావు కలెక్టర్‌కు విన్నవించగా, అప్పటికప్పుడు నిర్ణయం తీసుకొని



అధికారులకు పాఠశాలలో బోర్ వేయించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో డ్రైడే, ఫ్రైడే, తడి చెత్త, పొడి చెత్త, కంపోస్ట్ షెడ్ నిర్వహణ గూర్చి పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలుచేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిపి శరత్ రావు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్లు, డిఈవో రమేష్, తహశీల్దార్ మునీందర్, ఎంపిడిఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

# గడప గడపకు బిజెపి

### - తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం - బిజెపి నాయకులు డా.శైలేంధర్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అని బిజెపి నాయకులు డాక్టర్ ఎడమల శైలేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోలింగ్ బూత్ 251 నుండి 253 జాబితాపూర్ గ్రామంలో మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాబితాపూర్ గ్రామంలో గడప గడపకు బిజెపి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గం ముఖ్య నాయకులు డాక్టర్ ఎడమల శైలేంధర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి సుంకెట దశరథరెడ్డి జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కుల గంగాధర్, బిజెపి బూత్ అధ్యక్షులు అరిగెల శ్రీకాంత్, శెట్టి రవీంధర్, కొప్పెర రాజు, గడిదాసు తిరుపతి, బత్తుల జలపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధి పనులకు రూ.9.32 కోట్లు మంజూరు

### - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.9.32 కోట్లు నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. నిధుల మంజూరి పత్రాలను గ్రామాల వారీగా మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిధులు మంజూరు కోసం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని, మంజూరైన ఇట్టి నిధులను 334 పనులకు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నేషనల్ హైవేపై నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చందోలి సర్పంచ్ రవీంధర్, ఎంపిటిసి అశోక్, కుల సంఘాల అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య

### - రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటయోధుడు

# దొడ్డి కొమురయ్య

మొదటి పేజి తురువాయి..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులపై జరిగిన ఆకృత్యాలను ఎదురించి పోరాడి అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, కురుమ సంఘం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## బిజెపి బలోపేతానికి కృషిచేయాలి...

చందుర్తి, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని చందుర్తి మండల బిజెపి పార్టీ ఇంచార్జి శ్రీనివాస ప్రభాకరన్ అన్నారు. గత వారం రోజులుగా చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ పార్టీ స్థితిగతులను తెలుసుకుని కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో బీజేపీ పార్టీ పటిష్టంగా ఉందని మోడీ నాయకత్వంల సమిష్టిగా పనిచేస్తున్నారని, రానున్న అసెంబ్లీ, స్థానిక ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు సిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, పత్తిపాక శ్రీనివాస్, గడికొప్పుల జీవన్, కూతురు మహేందర్‌రెడ్డి, నరాగుల గంగస్వామి, పెరుక రంజిత్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, దురిశెట్టి రాజు, పకిడె శ్రీకాంత్, లోలపు శేఖర్, అయోధ్య పర్శరాములు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

### - అంబులెన్స్‌లో తరలించినా దక్కని ప్రాణం

చందుర్తి, ప్రభాతవార్త :



వేములవాడ-కోరుట్ల ప్రధాన రహదారి చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం ఆటోను టాటా ఏసీ ఢీకొన్న సంఘటనలో యువతి మృతిచెందింది. కోరుట్ల పట్టణానికి చెందిన రాగుల కృతిక కుటుంబ సభ్యులు వేములవాడ నుండి కోరుట్ల వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టాటా ఏసీ ఢీకొట్టడంతో కృతిక తలకు బలమైన గాయాలయ్యాయి. కృతికను చందుర్తి ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయగా పరిస్థితి విషమంగా మారడంతో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక ఎంపిటిసి పులి రేణుక భర్త కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యంగౌడ్ ప్రతిమ ఆసుపత్రి అంబులెన్స్‌ను డ్రైవింగ్ చేస్తూ వేములవాడకు తరలించాడు. అప్పటికే కృతిక పరిస్థితి విషమంగా మారడంత అప్పటికే మృతిచెందింది. టాటా ఏసీ వాహనం ఢీకొట్టి తప్పించుకోగా పోలీసులు పట్టుకున్నారు. కృతిక శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.

## కిషన్‌రెడ్డి, ఈటెల నాయకత్వంలో 2024లో బిజెపిదే అధికారం

వేములవాడ, ప్రభాతవార్త :



తెలంగాణలో 2024లో కిషన్‌రెడ్డి, ఈటెల నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని వేములవాడ మున్సిపల్ 24వ వార్డు కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. కొత్తగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన కిషన్‌రెడ్డికి, బిజెపి ఎలక్షన్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అదేవిధంగా తెలంగాణ గణనీయమైన అభివృద్ధి చెందుతుందన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పారిశుధ్య పోషణపై అవగాహన సదస్సు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పారిశుధ్య మరియు పోషణ దినం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ పట్టణంలో ఆరోగ్య పారిశుధ్య పోషకాహార దినం ప్రతినెల మొదటి బుధవారం జరుపుకోవాలని దానిలో భాగంగానే ఆశావర్కర్లకు, అంగన్వాడీ వర్కర్లకు, మున్సిపల్ వార్డు ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలకు, చిన్న పిల్లలకు, పౌష్టిక ఆహార పదార్థాలను, న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తుందని పోషకాహార లోపం





కలిగిన పిల్లలకు తీవరవమైన పోషకాహారం కోసం అదనపు కార్బోహైడ్రేట్లు కలిగిన పదార్థాలను బాలామృతాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం పోషకాహార లోపం కలిగిన పిల్లలకు అందజేస్తుందన్నారు. గర్భిణీలు, బాలింతలు, పోషకాహార లోపం కలిగిన పిల్లలకు తెలియజేసేలా అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు మున్సిపల్ వార్డు ఆఫీసర్లు అందరి సమన్వయంతో అవగాహనలు కలిగేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వార్డులలోని అంగన్వాడీ సెంటర్ల వద్ద మున్సిపాలిటీ సానిటేషన్ సిబ్బందిచే స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి బ్లీచింగ్ చల్లిస్తామని అదేవిధంగా వార్డులలో శానిటేషన్‌పై ప్రజలకు అవగాహన కలిగేలా మున్సిపల్ వార్డు ఆఫీసర్లచే అవగాహన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ సుచరిత, సూపర్‌వైజర్ కనకమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ ర్యూసీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, మున్సిపల్ వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ విక్రయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

### - కలెక్టర్ అనురాగ్ జయంతి

### - ముస్తాబాద్ ఫ్యాక్స్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

ముస్తాబాద్, ప్రభాతవార్త.

జిల్లాలో వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల స్టాక్, విక్రయాలను పరిశీలించేందుకు ముస్తాబాద్ ఫ్యాక్స్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎరువులు, విత్తనాల స్టాక్ జాబితాను పరిశీలించారు. విత్తనాలు, ఫర్టిలైజర్ మందుల విక్రయానికి సంబంధించిన రశీదు పుస్తకాలను, ఆన్‌లైన్ నమోదులను పరిశీలించారు. ఫ్యాక్స్‌లో డిఎపి కొనుగోలు కోసం వచ్చిన రైతు జైపాల్ రెడ్డితో మాట్లాడారు. విక్రయాలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఎంట్రీలను చేయాలని ఫ్యాక్స్ నిర్వహకులకు జిల్లాకలెక్టర్ సూచించారు. వాటి ఆధారంగానే ప్రభుత్వం జిల్లాలో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించి, అదనంగా జిల్లాకు అవసరమైన



స్టాక్‌ను కేటాయిస్తుందని అన్నారు. లేదంటే జిల్లా రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. వర్షాలు పడగానే విపరీతమైన డిమాండ్ పెరుగుతుంది కావునా అందుకు అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసిఎస్ సిబ్బంది తదితరులున్నారు.

## భారీ వర్షంతో ఊరట

### - విరిగి పడ్డ చెట్లు - ట్రాఫిక్‌కు అంతరాయం

పాలకుర్తి, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతం, పాలకుర్తి మండలంలో మంగళవారం సాయంత్రం కుండపోత వర్షం కురిసింది. గంటన్నర పాటు విరామం లేకుండా భారీ వర్షం కురిసింది. వర్షాకాలం అయినప్పటికీ వర్షాలు లేక, మరో వైపు ఎండలు దంచికొడుతున్న తరుణంతో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో జనానికి ఊరట లభించింది. ఈ భారీ వర్షంతో ఎక్కడికక్కడ రోడ్లని జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. బసంతనగర్ రాజీవ్ రహదారిపైన గాలులతోకూడిన భారీ వర్షం కారణంగా చెట్లు రోడ్డుపై విరిగి పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కన్నాల టోల్ గేట్ సిబ్బంది క్రేన్ సహాయంతో విరిగి పడ్డ చెట్ల కొమ్మలను తొలగించి, ట్రాఫిక్‌కు మార్గం సుగమం చేశారు. అన్ని గ్రామాల్లో ఇదే స్థాయిలో భారీ వర్షం పడటంతో పత్తి నాటుకున్న రైతులకు కొంత ఉపశమనం దొరికింది. మొలకెత్తిన పత్తి మొక్కలు ఎండిపోతున్న ఈ దశలో భారీ వర్షం కురడంతో రైతులు ఆనందం వెల్లువెత్తింది. వాతావరణంలో ఒక్కసారిగా మార్పు రావడంతో ఉక్కపోత తగ్గింది. మొత్తం మీద మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి సర్వత్రా సంతోషం వ్యక్తం అవుతుంది.

## స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశం కొరకు మండల స్థాయి ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త :



హైదరాబాద్ హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశాల కొరకు చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చందుర్తి మండలంలోని ప్రసు ఉత విద్యాసంవత్సరం 4, 5 తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశం కొరకు విద్యార్థులకు మంగళవారం ఎత్తు, బరువులను కొలవడంతో పాటు మండల స్థాయి వివిధ రకాల క్రీడా పోటీ పరీక్షలు రన్నింగ్ లాంగ్ జంప్, హై జంప్, బాల్ త్రోయింగ్, ఎత్తు అందుకోవడం పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయి పోటీ పరీక్షల ప్రవేశానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా బాధ్యులకు నివేదిక పంపించడం జరిగిందని నిర్వాహకులు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రతి లక్ష్మీనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు భాను రేఖ, విజయ, రమేష్, లౌడ్య రవి పాల్గొన్నారు

## రజక సంఘ భవనానికి నిధుల మంజూరీ


కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రజక సంఘ భవన నిర్మాణ అభివృద్ధికి రూ. 4లక్షలు మంజూరీ కాగా నిధుల మంజూరీ ప్రొసిడింగ్‌ను కోరుట్ల ఎమె ్మల్యే కల ్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంజయ్ కుమార్ ంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి, అన్ని కులాల అభ్యున్నతికి పాటుపడుతుందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మగొప్ప పోరాటాన్ని చేశారని, రాష్ట్ర ప్రభుత్వమే ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. కుల వృత్తులను ప్రోత్స హించడానికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని, రజకులకు 250యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సి పల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సి లర్ గుండోజి శ్రీనివాస్, రజక సంఘ అధ్యక్షుడు కొమ్మనపల్లి శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి చక్రం వార్షిక పురస్కారాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో ప్రగతి చక్రం వార్షిక పురస్కారాలను ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన డిపో మేనేజర్లు, కంట్రోలర్స్, కండక్టర్స్, డ్రైవర్లకు పురస్కారాలు అందించారు. పురస్కారాల ప్రధానో జుత్స వంలో భాగంగా కోరుట్ల డిపో మేనేజర్ ప్రసూన్నలక్ష్మీ, కంట్రోలర్ శేఖర్, డ్రైవర్ తిరుపతి, వేణు, కండక్టర్ ఎస్ఆర్.రావు, బీఆర్‌జి.రామ్‌లకు ఎండి సజ్జనార్ చేతుల మీదుగా అవార్డు అందుకోగా, ఘనంగా సన్మానించారు.

## అనుమానంతో హత్య..?

### వరకట్న వేధింపులే కారణమని బంధువుల ఆరోపణ..!

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణానికి చెందిన అబ్దుల్ జమీర్ అనే యువకుడు తన భార్య సజీదబేగం (21)పై అనుమానం పెంచుకొని హత్య చేసిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం పట్టణంలోని గంగంపేట్ ప్రాంతానికి చెందిన అబ్దుల్ జమీర్ అనే వ్యక్తితో పట్టణంలోని రహ్మత్‌పుర ప్రాంతానికి చెందిన సజీద బేగంతో గత 13నెలల క్రితం వివాహం జరిగింది. ఈ మధ్య భార్యభర్తల మధ్య విభేదాలు తలెత్తడం, భార్యపై అనమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం తన భార్య సజీదబేగంతో కెనాల్‌లో స్నానం చేసి వద్దామని చెప్పి కథలాపూర్ మండల శివారులోని వరద కాల్వకు తీసుకెళ్లి స్నానం చేసే క్రమంలో కాల్వలో పడవేశాడు. సజీదబేగం ఇంటికి రాకపోవడంతో యువతి కుటుంబ సభ్యులు ఇర్ఫాన్ బేగం స్థానిక పోలీసు స్టేషన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో జమీర్‌కు సజీద బేగంకు గొడవ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకొని జమీర్‌ను విచారించగా, కాల్వలో పడవేసి చంపినట్లు జమీర్ ఒప్పుకున్నాడు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషి

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామాభివృద్ధికి ప్రత్యేక కృషిచేస్తామని సర్పంచ్ అంబిరి కల్పన నరేష్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామా భివృద్ధికి ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామంలోని నక్కపల్లిలో హనుమాన్ ఆలయంలో సర్పంచ్ లక్ష రూపాయలతో మంగళవారం సీసీ బెడ్ నిర్మించారు. అలాగే బీరప్ప ఆలయానికి సర్పంచ్ సొంత డబ్బులతో అర గుంట భూమిని కొనుగోలు చేసి సిసి రోడ్డు నిర్మించారు. ఎన్నికల హామీలనె నెరవేర్చిన సర్పంచ్ కల్పన నరేష్‌ను ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం రమేష్, వైస్ చైర్మన్ పిట్టల రాజయ్య, వార్డు సభ్యులు సాగర్, శ్రీనివాస్, కొమ్ము రమేష్, కేశవేణి రాజు అభినందించారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల కుర్మ సంఘం అధ్యక్షులు, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, డైరెక్టర్లు మొగిలి రవి, పోతరాజు నాగేష్, నాయకులు ఏనుగుల కృష్ణ, లింగాల మల్లయ్య, మ్యాకల కొమురయ్య, ఏనుగుల పర్శరాములు, గుంటి నాగరాజు కుర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోషకాహారం అందించాలి

### - సిడిపివో ఎల్లయ్య

రుద్రంగి, ప్రభాతవార్త :



చిన్నారులకు విటమిన్లు కలిగిన పోషకాహారం అందించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సిడిపివో ఎల్లయ్య అన్నారు. మంగళవారం రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదికలో వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలతో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్‌పై సిడిపివో ఎల్లయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులందరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని కోరారు. గ్రామాల్లో ఆరోగ్యం, పారిశుధ్యం, పోషణపై ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు. అంటు వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎత్తు, బరువు కొలిచి పోషకాహారం లోపం ఉన్న వారికి విటమిన్లు కలిగిన పోషకాహారం ఇవ్వాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు బాలింతలు, గర్భిణీలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకర్, వైద్యాధికారులు సంపత్, సాయికృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మమత, ఏపీఎం సుధాకర్, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ఘనంగా జువ్వాడి రత్నాకర్‌రావు జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కా ంగ్రెస్ ధ్రువతార, మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావు ఆశయ సాధకులు, తనయుడు, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సి ంగరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో బర్త్‌డే కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజంలు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నర్సి ంగరావును భారీ మెజా ర్టీలతో గెలుపించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఏ.ఏ.నయీం, మ్యాకల నర్స య్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, శ్రీరాములు అమరేందర్, రిజ్వాన్, లక్ష్మణ్, భాస్కర్, రాజేశం, మోహన్, నజ్జు, విజయ్, అశోక్, శ్రీను, ప్రవీణ్, పరమేష్, శ్రావణ్,మధు, అవేజ్, అదిల్, జిబ్రాన్, ఇమ్రాన్, అబ్రార్, అబ్బు, రాజం, అజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. .

## ఉద్యోగుల బదిలీపై షెడ్యూల్ విడుదల పట్ల హర్షం

కోరుట్ల, ప్రభాతవార్త



గత 10సంవత్సరాల నుండి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు బదిలీల కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో పలుమార్లు పీఎంటీఏ టీఎస్ సంఘం ప్రాతినిధ్యం చేయగా, నేడు ప్రభుత్వం ప్రత్యేక చొరువ చూపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీ కోసం షెడ్యూల్ విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు రాజు జావద్, కార్యదర్శి వాసం మహేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షెడ్యూల్ విడుదల కోసం కృషజ చేసిన విద్యాశాఖ మంత్రి, మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్, రాష్ట్ర అధ ్యక్షుడు జగదీష్‌లకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇందుకు సహాకిరంచిన ఎమె ్మల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమె ్మల్సీ పూల రవీందర్, పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, కార్యదర్శి కమలాకర్‌లకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, సంఘ జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## దొడ్డి కొమురయ్య చిరస్మరణీయుడు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిరస్మరణీయుడని కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, విగ్రహ కమిటీ సభ్యులు మేకల సంపత్ యాదవ్, బాద్రపు మల్లేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం నుంచి వివిధ వాహనాల్లో మంథని నియోజక వర్గ కేంద్రంలో బొక్కల వాగు వంతెనపై ప్రారంభించే దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, రాచకొండ రవి, చిందం తిరుపతి, నడి గొడ్డు సంపత్, పెండ్లి నారాయణ, పంతగాని రవి, ఎల్లబోయిన రామ్మూర్తి, నీలం రాజయ్య, కొయ్యడ రవి, పొన్నగంటి చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## చైతన్య టెక్నో స్కూల్‌లోని స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహణ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చైతన్య టెక్నో స్కూల్‌లోని స్టూడెంట్స్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో చెప్పారు. విద్యార్థులతో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి భారతీయ ఎలక్షన్ విధానంపై విద్యార్థులకు అవగాహనను కల్పించడానికి ఈ ఎలక్షన్స్ విధానం వల్ల విద్యార్థులలో భవిష్యత్తులో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలన్న విషయం తెలుస్తుంది. ఎలక్షన్లో హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఆటల విభాగం కో కర్యూలర్ ఈ విభాగాలకు విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మురళి, సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ, సిసిఎ ఇంచార్జీ, ఒల్లాల పుష్పలత, రాజేంధర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమణకు పితృవియోగం

### పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్.జీరాం మరణం పట్ల సంతా పం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దంప తులు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్.జీరాం వారి స్వగృహం జగిత్యాలలో స్వర్గస్తులు కాగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్ కుమార్- రాధిక.వెంట నాయకులు మంచాల కృష్ణ, సాగర్‌రావు, బాలే శంకర్, దయాల మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సిఐ రమణమూర్తి అన్నారు. ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ఆటో డ్రైవర్లతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సిఐ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులకు ఆటోలో అనుమ తించ కూడదని, తప్పనిసరిగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలని, పరిమితికి మించి వేగంతో నడపరాదని సూచించారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలకు ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దత్తాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బ్లాక్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన జిల్లా స్థాయి క్విజ్ పోటీలను పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్బీఐ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లైజనింగ్ అధికారి శ్రీకుమార్ రావడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆదాయం, పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటూ సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అలాగే రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పోటీలను జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి మంచి స్పందన వచ్చిందని, పోటీలలో గెలుపు ఓట ములు సహజమని, ఫలితం ఏదైనా క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని అన్నారు. ఈ యొక్క జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ పోటీల్లో ఎస్.అన్విత, ఎస్ అమూల్య, ద్వితీయ స్థానంలో ఓ నితిన్, ఆర్ సౌమిత్, ఎ.వేదశ్రీ, డి సాయిదీప్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్ర మంలో జగిత్యాల ఎంఈవో గాయత్రి, జిల్లా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధు సూదన్, సెక్టోరియల్ అధికారి దేవేంధర్, అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు దొడ్డి కొమురయ్య

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య కురుమ అని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన ధర్మపురి రోడ్డులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పెత్తందారులకు జమిందారులకు వ్యతిరేకంగా పోరాడి మరణించిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్యగారని అన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరు వారి వారి రంగాల్లో పోరాట స్ఫూర్తిని ప్రదర్శించాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల కుల వృత్తుల అభివృద్ధి కోసం 11 నుండి 12 వేల కోట్లు నిధులు వెచ్చించి గ్రామా లలో గొర్ల పంపిణీ కార్యక్రమం చేపట్టింద న్నారు. గొల్ల కురుమల అత్యధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తారని, తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు ముఖ్యమంత్రి తీసుకు వచ్చారని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల కరెంటు, మిషన్ కాకతీయ, కార్యక్రమాల వల్ల వ్యవసాయం పండగలా మారిందని అన్నారు. బిసి గురుకుల ఏర్పాటు వల్ల బీద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. కళ్యాణ లక్ష్మి, ఆసరా పించన్లు, కెసిఆర్ కిట్లు, తదితర కార్యక్ర మాలు దేశంలో ఎక్కడ అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ కుసరి అనిల్‌కుమార్, కమీషనర్ నరేష్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్లు బొడ్ల జగదీష్, కూతురు రాకేష్, పంబాల రామ్‌కుమార్, కోరే గంగమల్లు, పిట్ట ధర్మరాజు, యూత్ అధ్యక్షులు గిరి, కురుమ సంఘం అధ్యక్షులు పుల్ల గంగారాం, కార్యదర్శి మహేష్, రంజిత్, ములాశపు రాజన్న, పుల్ల గంగమల్లు, గట్టు రాజు, రాచర్ల విజయ్, భగవాన్‌రాజు, రంగు మహేష్, రిజ్వాన్, కాంత్రి తదితరులు పాల్గొన్నారు.

## దుబాయిలో ఘనంగా వేదవ్యాసుడు వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గంగపుత్రుల ఆదిగురువు వేద వ్యాస మహర్షి వేడు కలు దుబాయిలో ఘ నంగా జరి గాయి. వ్యాస గురు పౌర్ణమిని పుర స్క రించుకొని గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం అధ్యక్షులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో వేద వ్యాసుడి వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ మన ప్రాచీన వేదాలను లిఖిత పూర్వకంగా అందించిన ఆది గురువు వేద వ్యాసుడు జన్మించిన రోజునే వ్యాస పూర్ణిమ, గురు పౌర్ణమిగా పిలుస్తారన్నారు. గంగపుత్రుల జాతిరత్నం వేదవ్యాసుడు కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు. వ్యాస మహర్షిని పూజించే వారికి గురు కృపతో పాటు అష్ట ఐశ్వర్యాలు లభిస్తాయని తిరుపతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు తోకల శంకర్, కార్యదర్శి బోరే ఇందయ్య, కోశాధికారి సముద్రాల నరేష్, మేడి రమేష్, గౌరవ సలహాదారులు పల్లికొండ రాములు, బోరే రాజన్న, నిర్మల్ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు, నర్సింలపల్లె అధ్యక్షులు మేడి రాములు, రాంపూర్ అధ్యక్షులు పందిరి రాజేష్, రాంపూర్ కార్యదర్శి కొండ్రు నారాయణ, చింతలపల్లి అధ్యక్షులు జింక నర్సయ్య, తాళ్లపేట అధ్యక్షులు నెన్నెల రాజేష్, వెల్గటూర్ గౌరవ సలహాదారులు గుమ్ముల నరేష్, హనుమంతుపల్లి కార్యదర్శి బోరే రాకేష్, ధర్మారం ఉపాద్యాక్షులు పందిరి చంద్రయ్య, నంబాల గౌరవ సలహాదారులు పల్లికొండ సురేష్ పాల్గొన్నారు.

## ధర్మపురిలో గోరింటాకు వేడుకలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ఆషాఢ మాసం సందర్భంగా స్థానిక అన్నపూర్ణ కిట్టి మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో మంగళవారం గోరింటాకు వేడుకల్ని ఘనంగా నిర్వ హించుకున్నారు. గునిశెట్టి మంజుల నివాసంలో వ ం వి ా ళ ల ం ద ర ా సమావేశం ఏర్పాటు చేసుకొని అమ్మవారికి పూజ నిర్వహించారు. అనంతరం గోరింటాకు పెట్టుకొని వేడుకలు జరుపుకున్నారు. ఆషాఢమాసం గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్యంతో పాటు, ఐశ్వర్యం కూడా లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ధర్మపురికి చెందిన గునిశెట్టి శ్రీనిథ్ అనే విద్యార్థి ఇటీవల నీట్ ఎంట్రన్స్ పరీక్షలో విజయం సాధించగా అతనిని ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ధర్మపురి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 50 మంది పేద విద్యార్థులకు జగిత్యాలకు చెందిన సామాజిక సేవకులు సామ ఉమాపతి, సంధ్యారాణి దంపతులు మంగళవారం బ్యాగులు పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న వారందరూ నిరుపేదలు కావడంతో వారికి ఏదైనా సహాయం అందించాలని భావించిన ఉమాపతి 50 బ్యాగులు కొనుగోలు చేసి, పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ ఉపాధ్యాయుడు బండి మహేష్, లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు దేవేంధర్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# గాలిలో దీపంలా 'గల్ఫ్ కార్మికుల' పరిస్థితి

**-రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఉన్న ఊరిలో ఉపాధి కరువై బతుకుదెరువు కోసం ఏడారి దేశాలకు వెళ్ళిన గల్ఫ్ కార్మికుల పరిస్థితి గాలిలో దీపంలా మారిందని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరంచంద్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కుటుంబాలను వదిలి ఎన్నో ఆశలతో గల్ఫ్ దేశాలకు వెళ్ళిన గల్ఫ్ కార్మికుల పరిస్థితి నేడు ఎంతో దయనీయంగా మారిందని, అక్కడి కంపెనీలలో చాలీచాలనీ జీతాలతో బతుకులు వెళ్లదీస్తూ చేసిన అప్పులు తీర్చలేక స్వదేశం తిరిగి రాలేక చివరకు అక్కడే అసువులు బాస్తున్నారాని ఇంటి దిక్కును కోల్పోయిన కుటుంబాలెన్నో రోడ్డున పడి దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ దేశాలలో మృతి చెందిన ఎందరో గల్ఫ్ కార్మికుల మృతదేహాలు సరైన ధృవపత్రాలు లేక అక్కడే మగ్గిపోయేవని కానీ అప్పట్లో మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు అక్కడి దేశ రాయబార కార్యాల యాలలతో స్వయంగా మాట్లాడి అట్టి శవపేటికలను వెనువెంటనే తెప్పించే వారాని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థకు వెన్నుదున్నుగా ఉన్న గల్ఫ్ కార్మికుడి పరిస్థితి నేడు ఎవరికి పట్టని ఎడారిగా మారిందని, వారి సంక్షే మానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం చొరవ తీసుకోక పోవడం విస్మయం కల్గిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో హామీలిచ్చిన సిఎం కెసిఆర్ ప్రస్తుతం వాటిని విస్మ రించారాని వారి ఓట్లతో గెలిచిన ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సైతం గల్ఫ్ కార్మికుల సంక్షేమం గురించి అసెంబ్లీలో ప్రస్తా వించక పోవడం అవకాశవాదాన్ని ఎత్తి చూపు తోందని ఆగ్రహించారు. గల్ఫ్ మృతుల కుటుంబా లకు రాష్ట్ర ప్రభుత్వం 10లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ప్రమాదవశాత్తు జరిగే మరణాలతో పాటు సహాజ మరణాలకు కూడ ప్రమాద భీమా వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలి

**-మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆగసురేష్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆగసురేష్, ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్, మ్యాక శివలు కోరారు. మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ నిత్యం జరిగే వివిధ సంఘటనలను ప్రజలకు చెరవేస్తున్నారాని కొందరు జర్నలిస్టులకు సంస్థలు జీతాలు ఇవ్వగా, కొందరికి వచ్చే జీతాలు సరిపోక చాలీచాలని జీవితాలను గడుపుతున్నారాని తెలిపారు. జర్నలిస్టుల పిల్లల భవిష్యత్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. కొన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్‌లు జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా విద్యాధికారికి లిఖిత పూర్వకంగా ఆదేశాలు జారీ చేస్తున్నారాని దీనిని పరిగణలోకి తీసుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా (టియుడబ్ల్యూజె ఐజెయు) ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా కమిటి సహకారంతో ఫీజు రాయితీపై ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ ఆజీమ్, జంగం విజయ్, తరి రాజశేఖర్, అలాల రాజేష్, ఒంకారి శ్రీనివాస్, మదాస్తు రాజేష్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మసూద్, హేమాద్, పింజరి శివ, బొల్లం రాజు, కలీమ్, సజెబ్, షబియోద్దిన్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా కొమొరెడ్డి కుటుంబం

**-కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి రాంచందర్, కరంచంద్**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



జర్నలిస్టులకు అండగా కొమొరెడ్డి కుటుంబం ఉంటుందని కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి రాంచందర్, కరంచంద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆగసురేష్, గౌరవాధ్యక్షుడు దాసం కిషన్‌లతో పాటు కార్యవర్గాన్ని కాంగ్రెస్ నాయకులు రాంచందర్, కరంచంద్‌లు సన్మానించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే, దివంగ నేత కొమొరెడ్డి రాములు పోరాటం చేసేవాడని, జర్నలిజం చదివిన వ్యక్తిగా జర్నలిస్టుల పైన అమితమైన ప్రేమ ఉండేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని పొంది ఆయన వారసులుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే, దివంగ నేత కొమొరెడ్డి రాములు చిత్రపటానికి మెట్‌పల్లి ప్రెస్ క్లబ్, ప్రింట్ మీడియా సభ్యులు పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు బూరం సంజీవ్, మ్యాకల శివ, ఉపాధ్యక్షుడు ఆజీమ్, జంగం విజయ్, తరి రాజశేకర్, అలాల రాజేష్, ఒంకారి శ్రీనివాస్, మదాస్తు రాజేష్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మసూద్, హేమాద్, పింజరి శివకుమార్, బొల్లం రాజు, కలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైన మోడల్ పాఠశాల విద్యార్థిని

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదివిన మండల కేంద్రానికి చెందిన టి.శ్రీవైష్ణవి బాసర ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా బాసర ట్రిబుల్ ఐటికి విద్యార్థిని టి.శ్రీవైష్ణవి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహంను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసా గర్‌రావు మంగళవారం ఆవిష్క రించారు. కాగా ఇట్టి విగ్రహ దాతగా మెట్‌పల్లిలోని తిరుమల నర్సింగ్‌హోమ్ ఆధినేత డా.రాణవేని సత్యనారాయణ వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శతాబ్దాల క్రితమేదేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడి బడుగు, బలహీనుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిన పోరాట యోధుడు పూలే అని తెలిపారు. అనంతరం ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కంఠం భారతి రమేష్, వైస్‌ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, ఎంపిటిసి దేశెట్టి శాంతి జీవన్, నాయకులు నేమూరి సత్యనారాయణ, జగన్‌రావు, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, ముదిరాజ్ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల కోసం రూ.9.32 కోట్లు నిధులు మంజూరు

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి,ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.9.32 కోట్లు నిధులు మంజూరయ్యాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. నిధుల మంజూరి పత్రాలను గ్రామాల మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిధులు మంజూరు కోసం ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని, మంజూరైన ఇట్టి నిధులను 334 పనులకు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నేషనల్ హైవేపై నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా కిషన్‌రెడ్డి నియామకంపై హర్షం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షునిగా నియామకం అయినందుకు కొడిమ్యాల మండలం బిజెపి నాయకులు హర్షం వెల్లబుచ్చారు. ఎన్నికల సమయంలో అందరినీ కలుపుకొని పోయి పార్టీ పరంగా ముందుకు వెళ్లేందుకు కేంద్ర పార్టీ నిర్ణయం హర్షించదగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో చెన్న దేవేంధర్, నాంపల్లి రాజేశం, మార్గం చిరంజీవి మంచాల భూమేష్, మచ్చ రాజ్‌కుమార్, అంకం మహేంధర్, చెన్న శ్రీనివాస్, ఆరే అనిల్, వడ్డకొండ మధు, కొక్కుల నరేష్, వడ్లకొండ అంజయ్య, గాజుల నరేష్, చెన్న నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## లైసెన్స్ కల్గిన దుకాణాల్లోనే రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలి


మల్లాపూర్ - ప్రభాతవార్త :

లైసెన్స్ కల్గిన దుకాణాల్లోనే రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారి లావణ్య తెలిపారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలోని విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు విత్తన నమునాలు సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపించారు. అనంతరం వ్యవసాయాధికారి లావణ్య మాట్లాడుతూ రైతులు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసినతరువాత తప్పకుండా బిల్లులు తీసుకుని పంట కాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు. నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# చేను చెడగొట్టి... రెండోసారి విత్తనాలు పెట్టి

**-మొదటిసారి మొలకెత్తని పత్తి విత్తనాలు**
**-వాన జాడ లేక నష్టపోయిన రైతులు**
**-ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతులు**
**-విత్తనాలు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలేవి**
**-ఈ యేడాదైనా రైతుల ఆశలు ఫలించేనా**

కోనరావుపేట,ప్రభావార్త



వాన కాలం వచ్చిందంటే రైతులంతా పంటల సాగుకు సన్నహాలు చేసుకుంటారు. అందులో భాగంగా తమ తమ పంట పొలాల్లో పనుల్లో బిజీ బిజీగా ఉన్నారు. జూన్ మాసం ప్రారంభంలో అడపడపదఫా తేలిక పాటి జల్లులతో కూడిన వానలు కురియడంతో రైతుల మోములో ఆనందం వెల్లి విరిసింది. వర్షాలు కురిస్తాయనే గంపెడాశతో ఉన్న రైతుల ఆశలన్నీ ఆవిరైపోయాయి. ప్రతి యేడాది జూన్ రెండో వారంలో వానలు ప్రారభమయ్యేవి. కానీ ఈ యేడాది వానలు అసలస్యం కావడంతో రైతులు ఎప్పుడెప్పుడు వానలు పడుతాయనే ఆకాశం వైపుకు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్‌లో రోహిణీ కార్తె ముగింపులోనే రైతులు దుక్కులు దున్ని, పత్తి విత్తనాలు నాటారు. కానీ మృగశిర కార్తెలో ఆశించినంతగా వానలు పడుతాయనే ఆశతోనే ముందు గానే పత్తి విత్త నాలు నాటారు. కానీ వరుణ దేవుడు కరుణించకపోవడంతో ఎండ తీవ్రతకు విత్తనాలు మొదటి సారి మొల కెత్తలేదు. అప్పటికే పత్తి విత్తనాలు కొరత తీవ్రంగా ఉన్నప్పటికి, రెండింతలు డబ్బులు చెల్లించి, పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మరి విత్తనాలు నాటారు. రైతు ఒకటి అనుకుంటే, వానదేవుడు మరోకటి అనుకున్నాడు. మొదటి సారి విత్తనాలు మొలకెత్తకపోవడంతో, పంట చేను లు చెడగొట్టి, రెండో సారి విత్తనాలు విత్తేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అధిక ధరలకు పత్తి విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు, ములిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా, ఆవికాస్త మొలకెత్తకపోవడం, రెండో సారి పత్తి విత్తనాలు నాటేందుకు మరో సారి రెండింతలు కొనుగోలు చేసేందుకు రైతులు వ్యాపారుల వద్దకు పరుగులు పెడుతున్నారు. గత యేడాది పండించిన పత్తి పంటకు ఆశించినంతగా గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు విలవిలాడారు. ఉన్న పత్తిని అమ్ముకోకుండా ఇంట్లో నిల్వ చేసుకున్నారు. పెట్టిన పెట్టుబడులు మీదపడడంతో ఇంట్లో పత్తి నిల్వ ఉండడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. దీనికి తోడు ఈ సీజన్‌లో మొదటి సారి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులకు అదనంగా భారం పడడమే కాకుండా మరింత ఆందోళనకు గురి చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పత్తి విత్తనాలు అధిక ధరలు విక్రయించకుండా ఉన్న ధరకే విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### నాలుగు ఎకరాల్లో విత్తనాలు మొలకెత్తలేదు

**-సుంకరి రెడ్డి, రైతు సుద్దాల**

వానలు పడుతాయనే ఆశతో నాలుగు ఎకరాల్లో పత్తి విత్తనాలు పెట్టినాను. కానీ వానలు రాకపోవడంతో విత్తనాలన్నీ నేలపాలయ్యాయి. ఒక్క విత్తు కూడా మొలకెత్తలేదు. దీంతో రెండో సారి పెట్టెందుకు విత్తనాలు తీసుకవచ్చా. ఉన్న ధరకు విత్తనాలు ఇయ్యకుండా రెండింతలు తీసుకోని, బిల్లుమాత్రం ఉన్న ధరకే ఇస్తుంర్రు. లేదంటే పత్తి విత్తనాలు లేవంటున్నారు. నాలుగు ఎకరాల్లో రూ.12 వేల వరకు నష్టపోయాను. మళ్లీ విత్తనాలు పెట్టాలంటే, మళ్లీ అధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఉంది. అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు.




## పేదల పెన్నిది సీఎం కేసీఆర్

**-బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య**



కోనరావుపేట,ప్రభాతవార్త

పేదల పెన్నిధిగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నాడనీ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన రాయిని అంజలికి రూ.27 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైనా వైద్య సేవలందించేందుకు సీఎం సహాయ నిధి ద్వారా అదుకుంటారని అన్నారు. అపదలో నిలిచి, పేదలకు అండగా నిలిచే ముఖ్యమంత్రి దేశంలోనే కేసీఆర్ నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్,వెంగళ తిరుపతి, భూపతిరెడ్డి, ప్రవీణ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆరోగ్య సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలోని



సమావేశమందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యం గ్రామ ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పోషకాహార దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి నెల మొదటి బుధవారం ప్రతి గ్రామంలో ఆరోగ్యం,పారిశుద్ధ్యం, పోషకాహారం పై ప్రజలకు అవగహన కల్పించేందుకు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. స్వచ్ సర్వెక్షన్ గ్రామీణ్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. న్యూట్రిషన్ కిట్స్‌ను అందించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 0-6 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రతి రోజు పప్పు, నూనె,కోడిగుడ్లు,పాలు, భోజనం అందించడం జరుగుతుందన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లల్ని ఎప్పటికప్పుడు పరీక్షించి, వారి ఎదుగుదల పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అనంతరం ఎఎన్ఎం, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్‌లకు, ఆశా వర్కర్లకు ఈ కార్యక్రమం పై అవగహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్,ఎంపీడీవో రామకృష్ణ, సీడీపీవో సుచరిత, సూపర్‌వైజర్ గంగలక్ష్మి,హెల్త్ సూపర్‌వైజరులు రషీద్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ గర్జన విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



హైదరాబాద్‌లో నిర్వహించే బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలని తెలంగాణ బ్రహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి విజయసారధి అన్నారు.మంగళవారం పట్టణంలోని వేంకటేశ్వర అలయంలో బ్రహ్మ గర్జన వాల్‌పోస్టర్‌లను తెలంగాణ బ్రహ్మణ సంఘం రాష్ట్ర కోశాదికారి విజయసారది అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే బ్రహ్మగర్జన భారీ బహిరంగ సభను తెలంగాణ బ్రహ్మగర్జన విజయవంతం చేయాలని అన్నారు. వేలమంది మహిళలతో శ్రీలలిత సహ్రస పారయాణం వేద ఘోష పీఠదులచే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సంతోష్ శర్మ, శశికాంత్, నరేందర్, జయసారథి, ప్రవిణ్,శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లు అందజేత

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం గొల్లపల్లి (వట్టిమల్ల) విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లను అందజేసినట్లు సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ పర్శరాములు తన సొంత డబ్బులు రూ.5 వేలు ఆర్టీసీకి చెల్లించి, 60 మంది విద్యార్థులకు ఉచితంగా బస్సు పాస్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో వేములవాడ డీపో మేనేజర్ మురళికృష్ణ, హెచ్ఎం కవిత,ఉపాధ్యాయులు వెంకటేశ్, రవీందర్,వీబీఓ మల్లేశ్,మోహన్, అంజి, ఆర్టీసీ పీఆర్వో శ్రీనివాస్‌యాదవ్‌లు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


**-తమిళనాడు బిజేపి నాయకుడు దామోదరన్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

భారతీయ జనతపార్టీ బలోపేతానికి కృషి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తమిళనాడు బిజేపి నాయకుడు దామోదరన్ అన్నారు. మంగళవారం బూత్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ సిరిసిల్ల 80 బూతులకు 60బూతులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేయడం జరిగిందన్నారు. మిగిత బూత్‌లలో పార్టీని బటిష్టంగా ఉండేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ ఆడేపు రవీందర్, కైలాష్, నరేష్, అంజన్న నరేష్, సదానందం, రమేష్, మైసయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లిలో ప్రైవేట్ పాఠశాలల మజాకా




- ఫీజుల పెంపు ఇష్టా రాజ్యమా
- డిజిటల్, ఒలంపియాడ్, ఐఐటి, టెక్నో స్కూల్ పేరుతో దోపిడి?

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణ కేంద్రంలో అనుమతులు లేకుండా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు డిజిటల్ స్కూల్ పేరుతో మోసం చేస్తూ ఒలంపియాడ్, ఐఐటి, టెక్నో స్కూల్‌ల పేరుతో జిల్లా విద్యాశాఖ అధికారులను మ్యానేజ్ చేసుకుంటూ నడుపుతున్న సందర్భాలు లేకపోలేదు...కొన్ని అధికార పార్టీకి సంబంధించినవి అయితే మరికొన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులకు సంబంధించిన వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ నిలువుదోపిడికి పాల్పడుతున్నారానే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మెట్‌పల్లి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను ఇష్టారాజ్యంగా పెంచుతున్నారాని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో ఫీజులు మళ్ళీ ఎంత పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందగా అనుకున్నట్లుగానే ఫీజులు భారీగా పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై పెద్ద బండరాయిని మోపారు. మెట్‌పల్లి డివిజన్ పరిధిలో దాదాపు 150పై చిలుకు ప్రైవేట్ పాఠశాలలు ఉండగా వీటిలో 10వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో కొన్ని పాఠశాలలక కనీసం అనుమతులు లేవు కేవలం అద్దె భవనాలు చూపిస్తూ నిబంధనలకు విరుద్దంగా ఉన్నా ఆడ్మిషన్ల పేర డబ్బులు దండుకుంటున్నాయి. ప్రైవేట్ యాజమన్యాలు అయితే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూన్నా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యంకు నిదర్శనం. ఇలాంటప్పుడు ప్రైవేట్ పాఠశాల ఎలా ఉన్నా... వసతులు సరిగా లేకున్నా! ఈ విద్యాసంవత్సరం గత ఫీజు కంటే ఎక్కువ శాతం పెంచి ఫీజులు వసూలు చేస్తున్నాయి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు. మెట్‌పల్లి పట్టణ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం మండలాల్లో బ్రాంచీల పేరుతో విద్యా వ్యాపారం సాగిస్తూ పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు అధిక ధరలు నిర్ణయించి అమ్ముతున్నారు. అయినప్పటికి ఇట్టి స్కూళ్ళకు రెన్యూవల్‌కై దరఖాస్తు పెట్టుకుంటే విద్యాశాఖాధికారులు అనుమతులు ఇస్తున్నారు.

**నియంత్రణ చట్టం ఏమైంది?**

రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై గత మార్చి నెలలో ప్రొ.తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమిటి వేసింది. ఆ కమిటి వివిధ రాష్ట్రాల్లోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణపై అధ్యాయనం చేసి ప్రభుత్వానికి పేజీల నివేదికను అందించింది. అయితే ఆ కమిటి ప్రతి ఏటా దాదాపుగా శాతం ఫీజు పెంచుకోవచ్చుననే ప్రతిపాదన చేసింది. కాని ఫీజుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉండాలని సూచించింది. అలాగే స్కూల్ ఫీజుల పెంపు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయం తీసుకుని దీనికోసం విధి విధానాలు ఏర్పాటు చేసేందుకు ఉపసంఘాన్ని సైతం నియమించారు. కాని ఇప్పటి వరకు ఆ ప్రయత్నం జరగలేదు. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్ అసోసియేషన్ నిరసనలు చేస్తున్న ప్రభుత్వం పెద్దలు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారు.



# బహుజన వీరుల విగ్రహాలు భవిష్యత్తు తరాలకు దిక్సూచులు

**- ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ**



**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న బహుజనల బిడ్డల విగ్రహాలు భవిష్యత్తు తరాల వారికి ఒక దిక్సూచిలా ఉంటాయని తెలంగాణరాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం మంథలో పుట్ట లింగమ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తొలితరం పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి ఆయన జడ్పీ చైర్మన్ పుట్ట మదు, పెద్దపల్లి ఎంపి బొర్లకుంట వెంకటేశ్‌నేతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో ఎక్కువగా బ్రాహ్మణుల ఆదిపత్యం ఉంటుందని ఇలాంటి గడ్డపైన జడ్పీ చైర్మన్ పుట్ట మధు బహుజన వీరులు, పోరాటా యోధులు లాంటి మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఇలాంటి వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తే అవి భవిష్యత్తు తరాల వారికి దిక్సూచిలాగా ఉంటాయని ఆయన అన్నారు. ఎక్కడా లేనివిధంగా అన్ని వర్గాలకు చెందిన పోరాట యోధుల విగ్రహాలను మంథని ప్రాంతంలో నెలకొల్పటం చారిత్రాత్మకమన్నారు. మంథని ప్రాంతం పోరాటాల గడ్డ అని ఇక్కడి నుండి ఎన్నో ఉద్యమాలు జరిగాయన్నారు. అదేవిధంగా గతంలో ఉద్మమంలో పనిచేసిన జ్ఞాపకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాదనకోసం తొలితరం పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన త్యాగాలను ఉద్యమాన్ని స్ఫూర్తి గా తీసుకుని మలివిడుత తెలంగాణకోసం పోరాటాలు చేసి రక్తం చిందించకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని దీనిలో భాగంగా 1200మంది విద్యార్థులు అమరులు కావటం దురదృష్టమన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదు మాట్లాడుతూ మంథని ప్రాంత ప్రజలకు బహుజన నాయకుల పోరాటాలను గుర్తు చేసేవిధంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మహనీయు పోరాటస్ఫూర్తిలో అందరు కలసికట్టుగా ఉండాలన్నారు. గతంలో మంథని ప్రాంతంలో కేవలం ఒకేవ్యక్తి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మహానాయుల విగ్రహాలను పెట్టలేక పోయారన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహాకమిటీ చైర్మన్ పర్శ బక్కయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి లనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కుర్ర లింగయ్య, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనుల ప్రారంభించిన సర్పంచ్

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంకు వెళ్లే రోడ్డు నిర్మాణంకు ముఖ్యమంత్రి కెసిఆర్ స్పెషల్ ఫండ్ ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ మంగళవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లం సత్తితోపాటు పలువురు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు

**నేను కార్యకర్తలా పనిచేస్తా.. ఈటల**





Arun Singh
National General Secretary

भारतीय जनता पार्टी
Bharatiya Janata Party

Dated: 4th July, 2023

Organisational Appointment

BJP National President Shri Jagat Prakash Nadda ji has appointed Shri Etela Rajender, MLA and Ex-Minister of Telangana as Chairman of Election Management Committee of Telangana BJP for the forthcoming Assembly Elections.

This appointment comes into immediate effect.

(Arun Singh)
National General Secretary &
Headquarter Incharge

Copy to:
State President, State Incharge, State General Secretary (Org.), Telangana, BJP

For Information:
Hon'ble National President
Hon'ble National General Secretary (Org.)

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** భారస రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల ఆవినీతి, దోపిడి, బంధుప్రీతి పాలనలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు అన్ని విధాల నష్టపోయారని, ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఏ క్షణంలో ఎన్నికలు జరిగిన భారతీయ జనతా పార్టీ (బిజెపి)ని గెలిపించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ఈటల రాజేందర్‌ను తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్‌గా కేంద్ర అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేయడంతో ఈటల రాజేందర్, ఆయన వర్గీయులు హర్షం వ్యక్తం చేసారు. తెలంగాణలో బిఆర్ఎస్, కేసిఆర్ కుటుంబ పాలన... అక్రమాస్తుల సంపాదన, రాజకీయ ఎత్తుగడలు ఆయన తీరుతెన్నుల మీద తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని రాష్ట్ర ప్రజల ముందు కేసిఆర్ దోపిడి పాలనను ఎండగడతానని ఈటల రాజేందర్ తేల్చి చెప్పారు. ఒక శాసనసభ్యునిగా, మాజీ మంత్రిగా, చేరికల కమిటీ చైర్మన్‌గా తనకు 22సంవత్సరాల అనుభవం ఉన్నదని ఆ అనుభవాన్ని భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి ఒక అలుపెరగని కార్యకర్తగా బిజెపిలోని అన్ని వర్గాల క్యాడర్‌ను కలుపుకుని కేసిఆర్ ప్రభుత్వంపై సమరశంఖం పూరిస్తానని ఈటల రాజేందర్ తేల్చిచెప్పారు. భారాస, కాంగ్రెస్ అంతర్గత మిత్రులని, కాంగ్రెస్ ఓటు వేస్తే బిఆర్ఎస్‌కు వేసినట్లేనని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. అటు కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంటే గ్రామ స్వరాజ్యం.. గ్రామ వికాసంతో ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉంటరన్నారు. కేసిఆర్ ప్రభుత్వం పుటకోమాట.. నెలకో పథకంతో ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికలు దగ్గరకు రాగానే.. ముఖ్యమంత్రికి ప్రజలు గుర్తుకు వస్తారని, ఆ తదుపరి పథకాలు గుర్తుకు వస్తాయని,.. ఆయన మాయలు, అయన విద్యలు ప్రజలు కళ్లార చూసారని ఇక నమ్మరుకాక, నమ్మరని ఈటల రాజేందర్ అన్నారు. ఉద్యమ సమయంలో ఉన్న కేసిఆర్ ఇప్పుడు రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలంగాణ సిద్దంతాలను తుంగలో తొక్కి ధనార్జానే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నాడని, ఇక ప్రజలు తిరుగుబాటుకు సిద్దంగా ఓట్ల ద్వారా బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఈటల రాజేందర్ అన్నారు. బిజెపిని అధికారంలోకి తీసుకురావడానికి మా బిజెపి పార్టీ నేతలందరి లక్ష్యమని, ప్రజలే మా బలం.. ప్రజలే మా బలగమని ఈటలరాజేందర్ తన మాటలతో ఎన్నికల శంఖరావం పూరి ంచారు.

**ఈటల నియామకం పట్ల హుజురాబాద్‌లో సర్వత్ర హర్షం...:** హుజురాబాద్ బిజెపి శాసనసభ్యుడు ఈటల రాజేందర్‌ను రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్‌గా నియామకం చేయడం పట్ల బిజెపి నేతలు నియోజకవర్గంలో సర్వత్ర హర్షం వ్యక్తం చేసారు. ఆయన సారధ్యంలో ముందుకు సాగుతామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షుడు జీడిమల్లేష్, జిల్లా నాయకులు ఆకుల రాజేందర్, చెల్పూర్ గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్‌గౌడ్, రంగాపూర్ సర్పంచ్ బింగి కర్ణాకర్‌లతో పాటు అనేక మంది హర్షం వ్యక్తం చేసారు.

## సామూహిక ఇంకుడు గుంతల
# నిర్మాణాలను పరిశీలించిన డిపిఓ

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మేజర్ పంచాయతీ పరిధిలోని బిసి కాలనీలో సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణ పనులను మంగళవారం జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్యం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల చేపట్టిన నిర్మాణ పనులను ఆయన పరిశీలించి ఇంకుడు గుంతల ఏర్పాటు పై అవగాహన అవసరమున్న చోట నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా గ్రామంలోని నర్సరీని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పెంచిన మొక్కలను రాబోయే హరితహారంలో ప్రణాళికబద్ధంగా నాటేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా మల్యాలకు వచ్చే ప్రధాన మార్గంలో రెవెన్యూ ప్లాంటేషన్లను కూడా ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిడివో వెంకటేశం, పంచాయతీ అధికారి వాసవి, గ్రామపంచాయతీ కార్యదర్శి గుండేటి రవీందర్, ఈజీఎస్ ఈసి మనోజ్ కుమార్, టిఏ లావణ్య పాల్గొన్నారు.



# స్వామి వివేకానందకు అల్ఫోర్స్ ఘన నివాళి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్వామి వివేకానంద దేశ భక్తికి, ధృడ సంకల్పానికి మారుపేరని, నిర్విరామకృషికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలో అల్ఫోర్స్ ఇ-టెక్నోస్కూల్‌లో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశం నేడు బ్రిటీష్ వారి చరలనుండి విముక్తి పొందినదని, అన్ని రంగాల్లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నదని గుర్తు చేస్తూ వారి ప్రేరణ కారవంగానే కచ్చితమైన సంకల్పంతో విజయాలకు చిహనంగ మారారని, వారి సేవలు ప్రతీకని కొనియాడుతూ స్వాతంత్ర్య సమరయోధంలో కీలకంగా వ్యవహరించడమే కాకుండా భారత దేశ స్ఫూర్తిని ఇతరులలో నింపి నూతన శఖానికి బీజం వేశారని వారు తెలిపారు. యువతకు నేటికి స్వామి వివేకానంద స్ఫూర్తి అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. వారి గొప్పతనం చరిత్ర పుటల్లో నిల్చిపోతుందని, చాలా విలువైనదని, చారిత్రాత్మకమైనదని చెప్పారు. జై వివేకానంద.. జైజే వివేకానంద, జయహో భారత్.. యువ భారత్,



పలు నృత్యాలు చాలా ఆకర్శనగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యూస్పైడర్ సంస్థకి ఎంపికైన అల్ఫోర్ విద్యార్థినిలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** క్యూస్పైడర్ కంపెనీ జూన్ 29వ తేదీన నిర్వహించిన ఇంటర్వ్యూలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు బి.సాయిమేఘన, పి.నిఖిత రాజశ్రీ, ఆర్.దుర్గాభవాని, సిహెచ్.మణితన్మయి, సిహెచ్.సాయిప్రియ, ఇందువర్మే, బిబిఏ విభాగం నుండి ఆర్.సౌమ్య, ఎం.అర్చన, బికాం విభాగం నుండి ఎంపికైనట్లు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్యూస్పైడర్ కంపెనీ నిర్వహించిన శిక్షణ, ఉపాధి పద్ధతిలో ఎంపికైనా సందర్భంగా కళాశాలలో ప్రథమ సంవత్సరం నుండే నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తూ వివిధ దేశీయ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైనందుకు సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, టీపీఓ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకబృందం తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి

## - సింగిరెడ్డి తిరుపతిరెడ్డి

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త



పనిచేయాలని బీజేపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి కార్యర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండలంలోని సీతంపేట గ్రామంలో 218,219 బూత్ అధ్యక్షులతో బూత్‌సబ్‌సే మజ్బూత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు నుంచి వచ్చిన ఆల్పకాలిక విస్తారక్ వెట్రివెల్ మురుగన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండడం కోసం అనేక రకాల ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఆ పథకాలను బీజేపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం ప్రధాని మోడీ 9 సంవత్సరాల సేవ సుపరిపాలన సంక్షేమం అభివృద్ధి గురించి ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూతు అధ్యక్షులు తెడ్ల శ్రీనివాస్, బుద్ధి రాజు, తుపాకుల సతీష్, మక్కపల్లి కుమార్, బక్కతట్ల రాకేష్, తెడ్ల మహేష్, చిలుక మహేష్, బుద్ధి సునిల్, బోయిని వినయ్, కోటి, వడ్లూరి చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలకు పిలుపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్‌కై ఆగస్టులో దేశ వ్యాప్త ఆందోళనలకు ఐఎఫ్‌టియు పిలుపునిచ్చింది. ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ సమావేశాలు జులై 2, 3 తేదీలలో గోదావరిఖనిలో జరిగాయి. ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ, ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ రెండు రోజులు జరిగిన సమావేశంలో దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలను, సంపదను బహుళ జాతి సంస్థలకు కారు చౌకగా అమ్మే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న పర్మినెంట్ కార్మికులను తగ్గించి, వారి స్థానంలో కాంట్రాక్టు కార్మికులను పెంచుతున్న ఈ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఐఎఫ్‌టియు నిర్ణయించింది. ఆగస్టు 15 వరకు అన్ని రాష్ట్రాలలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లు నిర్వహించి, ఆగస్టు



21 నుంచి 26 వరకు అన్ని రాష్ట్రాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మిక వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా ఐఎఫ్‌టియు ఆందోళన కార్యక్రమాల్లో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్, వీకే పటోలే, ఆసీష్, కుల్విందర్ సింగ్, కె.పొలారి, జోగేంద్ర, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.జనార్ధన్, అరుణ, భారతి, రాజేష్, ప్రతాప్, జిల్లా నాయకులు ఈ.నరేష్, ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్ తదితరులున్నారు.

కరీంనగర్ వార్త

# కాంగ్రెస్ పార్టీ పథకాలు చూసి బిఆర్ఎస్, బీజేపీ నాయకుల పీటలు కదులుతున్నాయి

## - ఇచ్చిన ప్రతిహామీ అమలుచేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం
## - రఘునందన్ రావు ఆరోపణలో వాస్తవమెంతో బండి సంజయ్ చెప్పాలి
## - నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఖమ్మం జనగర్జన సభకు వచ్చిన జనాన్ని చూసి బిఆర్ఎస్, బీజేపీ నాయకుల పీటలు కదులుతున్నాయని తెలిపోయి, ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వృద్ధాప్య పించన్లు నెలకు 4వేలు చొప్పున ఇస్తామంటే సాధ్యం కాదని అంటున్నారని, రూ.కోట్ల కమీషన్ల పేరు మీద దండు కోవడం మాత్రమే బిఆర్ఎస్ నాయకులకు తెలుసని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ మంత్రులు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఎప్పుడో ఇవ్వాల్సిందని పేర్కొవడం విడ్డూరంగా ఉందని, సోనియా గాంధీ పట్టుబట్టి ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యేదా అని అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ వాస్తవాన్ని ఒప్పుకోలేదా అని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎండి.తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ అఖిల్, కుర్ర పోచయ్య, సయ్యద్ ఖంరొద్దిన్, దన్న సింగ్, ముక్క భాస్కర్, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, పోరండ్ల రమేష్, ఎండి.చాంద్, షేక్.శేహన్న, బాలబద్రి శంకర్, జీడి రమేష్, మామిడి సత్యనారాయణరెడ్డి, రాజ్ కుమార్, మహమ్మద్ భారీ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల వినియోగంపై నిషేదాజ్ఞలు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: కరీంనగర్ కమీషనరేట్ పరిధలో భద్రత కారణాల దృష్ట్యా పారాగ్లైడర్స్, రిమోట్ కంట్రోల్ డ్రోన్స్, రిమోట్ కంట్రోల్ మైక్రోలైట్ ఏయిర్ క్రాఫ్ట్‌ల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదాజ్ఞలు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. పైన పేర్కొన్న సాంకేతిక పరికరాలను ఈ మధ్యకాలంలో వివాహాది శుభకార్యాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా వినియోగించబడుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులు, అసాంఘికశక్తులు వీటిని వినియోగించే అవకాశాలుండటంతో సదరు సాంకేతిక పరికారల వినియోగాన్ని నిషేదించడం జరిగిందని చెప్పారు. ఎవరైనా వినియోగించదలచినట్లయితే పోలీసుల అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఐపిపి సెక్షన్ 188 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు**

కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఎసిపిల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని చెప్పారు. ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. పైన పేర్కొన్న ప్రాంతాలలో మ్యూజిక్‌లు, పాటలు, ప్రసంగాలు చేయవద్దని కోరారు. ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగరే పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్‌లో సిపిఎం ఆధ్వర్యంలో వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం నవాబు నాయకత్వంలో భూస్వాములు, జాగిర్దారులు, దేశముకలు ప్రజలతో వెట్టి చాకిరి చేయించుకునే పద్ధతికి వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విసునూర్ దేశముక్ దోపిడీని ఎదురించడానికి 1946 జులై 4న కడివెండి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రదర్శనలు నిర్వహిస్తున్న సందర్భంలో దొరల గడీల నుంచి కాల్పులు జరపగా, దొడ్డి కొమురయ్య వీర మరణం పొందారని అన్నారు. దొడ్డి కొమురయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాబోయే రోజుల్లో పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శీల పోరాటాలు నిర్వహించడమే దొడ్డి కొమురయ్యకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.జ్యోతి, సీపల్లి రవీందర్, నాయకులు ఎస్.దిలీప్, మల్లారపు కొమురయ్య, ఎస్.వెంకటస్వామి, ఆరెపల్లి చంద్రయ్య, మామిడిపల్లి శ్రీనివాస్, అంబాల చిన్న, సురేష్, బొంకూరి శంకర్, నర్సయ్య తదితరులున్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రామగుండం మండలంలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని విద్యార్థులకు స్థానిక ఎన్టీపీసీ టిటిఎస్‌లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్పోర్ట్స్ స్కూల్స్‌కు ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించారు. పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. తెలంగాణ యువతను జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి శిక్షణను క్రీడా పాఠశాలలో అందించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో ప్రావీణ్య లేని విద్యార్థుల కంటే ప్రావీణ్యత సంపాదించిన విద్యార్థుల మైండ్ వెయ్యి రేట్లు అధధికంగా పని చేస్తుందని అన్నారు. భవిష్యత్‌లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించుకోవడానికి కూడా క్రీడలు దోహద పడుతాయని అన్నారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పీఈటిలు శ్రీనివాస్, శోభారాణి, కవిత, రమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దళితబంధుని రాజకీయాలకు అతీతంగా అమలు చేయాలి

**- డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో రామగుండం తహాశీల్దార్‌కు వినతి అందజేసిన నాయకులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దళితుల అభ్యున్నతి కోసం, వారి సంక్షేమం కోసం దళిత బంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినప్పటికీ కేవలం ఆయా నియోజక వర్గాలప్రజాప్రతినిధులకు దళిత బంధు కమీషన్ల బంద్‌గా మారిందని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమితి నాయకులు మద్దెల దినేష్, రామగుండం నగర కార్యదర్శి ఎర్రల రాజయ్యలు ఆరోపించారు. మంగళవారం దళిత హక్కుల పోరాట సమితి రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక తహాశీల్దార్‌కు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలని, గృహ లక్ష్మి పథకాన్ని 3 లక్షల నుంచి 10లక్షలకు పెంచాలని ఈ వినతి ద్వారా కోరారు.



రాష్ట్ర ప్రభుత్వం దళితుల పట్ల వివక్ష చూపకుండా అన్ని రకాల పథకాలనను షర తులు లేకుండా అర్హులైన వారికి అందజేయాలని వారు ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, నాయకులు శనిగరపు చంద్రశేఖర్, గడప శ్రీకాంత్, సాగర్, కల్యాణ్, శ్రీనివాస్, కరీం, గంగారపు చంద్రయ్య తదితరులున్నారు.

# ఐఎన్‌టియుసి బాయి బాట



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్‌టియుసి ఆర్జీ 1 బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో బాయి బాట కార్యక్రమం మంగళవారం జిడికె 2వ ఇంక్లయిన్‌లో జరిగింది. ఈ సందర్భంగా నానాయకులు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో, హక్కుల సాధనలో ఐఎన్‌టియుసి ముందుంటుందని అన్నారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డులో అలవెన్సుల మీద 25శాతం ఇప్పించడంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కీలక పాత్ర పోషించారని అన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి నాయకత్వాన్ని బలపరిచి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుండేటి శ్రీనివాస్, బూర జగన్మోహన్, నీరటి సాగర్, ఎడులాపురం శ్రీనివాస్, ఆంజనేయులు, దేవాచారి, జనగామ రాజేశం, భరత్, శ్యాం, అన్వేష్ తదితరులున్నారు.

# ఆయిల్ పామ్ తోటల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**- మండల వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక**

**ముత్తారం, ప్రభాతవార్త.**

జులై, ఆగస్టు నెలలో ముత్తారం మండలంలో ఆయిల్ పామ్ తోటలు పెట్టుకునే రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారిని మౌనిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టా పాసు బుక్ జిరాక్స్, ప్రస్తుత 1బి, ఆధార్ కార్డు జిరాక్స్, ఎస్‌బిఐ, లేక యూనియన్ బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, ఒక పాస్ పోర్టు సైజ్ ఫొటోతోపాటు ఒక్కొంటికి 20 రూపాయల చొప్పున, ఎకరానికి 57 మొక్కలు ఏర్పాటు చేసేందుకు రుసుముతో డిహెచ్ఎస్ఓ పెద్దపల్లి పేరు డిడి తీయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన రైతులు ఆయిల్ పామ్ తోట ఏర్పాటును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఈటల నియామకం పై బిజెపి నేతల హర్షం

**వీణవంక, ప్రభాత వార్త:**

హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్ గా నియమించడంతో హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ఆదిరెడ్డి, జిల్లా నేతలు నరేష్, నర్సింహ రాజు, సమ్మిరెడ్డి, మారం తిరుపతి రెడ్డి, మండల గ్రామశాఖ అధ్యక్షులు మోటం వెంకటేష్, మండల నేతలు ఉడుత కుమార్, ప్రశాంత్, దామోదర్, గోపినాథ్ తో పాటు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 4వ డయాబెటిక్ టెస్టింగ్ క్యాంప్‌ను పెద్దపల్లిలోని ఐటిఐ గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం 6 నుంచి 7.30గంటల వరకు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో 60 మందికి షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంప్‌లో ముఖ్య అతిథిగా మల్టీపుల్ డయాబెటిస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రేకులపల్లి విజయ, పూర్వ జిల్లా గర్నవర్ పాల్గొని డయాబెటిస్‌పై అలవగాహన కల్పిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పెద్దపల్లి లయన్స్ క్లబ్ డయాబెటిక్ క్యాంప్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంప రోహిత్ షుగర్, బిపి ఉన్న వారికి అప్పటికప్పుడు మందులు రాసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ డాక్టర్ రేకుల శశాంక, లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, ట్రెజరర్ గంట్ల రాంచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మీసాల సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ రాచకట్ల నర్సింహ స్వామి, సీనియర్ సభ్యులు కజ్జపు భగవాన్, బండ ప్రసాద్ రావు, మట్ట రాంరెడ్డి, ఆరెపల్లి కుమారస్వామి, తాళ్ల నరేందర్, విజిత్ రావు తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ నిధుల వివరాలు ఇవ్వండి

**- సమాచార హక్కు చట్టం ఫిర్యాదు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



మండలంలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ నిధులు, ఖర్చులు, బ్యాంక్ లావాదేవీల వివరాలు అందించాలని అదే గ్రామానికి చెందిన కాంపల్లి రాఘవ మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను మంగళవారం రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్ ప్రకారం తెలియ పర్చాలని కోరారు. గ్రామ పంచాయతీ ఖాతాలో 1.4.2013 నుంచి 22.6.2023 నిధుల నిల్వ వివరాలు, బ్యాంక్ అకౌంట్ నివేదిక, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన జిపికి సంబంధించి ఎస్ఎఫ్‌సి 14, 15 ఫైనాన్స్‌ల నుంచి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు, పంచాయతీకి ఖర్చు చేసిన జిఎస్‌టి, బిల్లులు, పాలక వర్గం తీర్మాణం, 22 జూన్ 2023 వరకు గ్రామ పంచాయతీలో చేసిన తీర్మాణాలు, హాజరైన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల వివరాలు, పాలక వర్గం తీర్మాణం చేసిన పనులు, నిధులు, ఎంబి రికార్డులతోపాటు పంచాయతీ పూర్తి వివరాలు ఇవ్వాలని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# షీ టీం అవగాహన సదస్సు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1 సిఎస్‌పిలో షీటీం ఇన్‌ఛార్జి, ఎఎస్ఐ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగురాల్లకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరైనా ప్రేమ పేరుతో వేధించినా, బస్సులో ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు అసభ్యంగా ప్రవర్తించినా, ఎవరైనా కాలేజీకి వెళ్లేడప్పుడు, లేదా వచ్చేటప్పుడు వేధించినా, కాలేజీలో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, మీ పట్ల గానీ ఎవరి పట్లైనా అసభ్య సైగలు చేసిన, అసభ్యకరమైన మెసేజ్‌లు పంపినా, అశ్లీల చిత్రాలు పంపిన షీ టీంకు వాట్సప్ 6303023700కు మెసేజ్ పంపితే తక్షణమే వరిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో షీ టీం బృందం స్నేహలత, సురేష్, ఏరియా వర్క్‌షాప్ డిజిఎం మదన్ మోహన్, డేవిడ్, శ్రీనివాస్, జితేందర్ సింగ్, చంద్రశేఖర్, ఏరియా వర్క్‌షాప్ కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు అందిస్తాం

**- ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ**

మంథని - ప్రభాతవార్త



అర్హులైన జర్నలిస్టులందరికి త్వరలోనే ఇండ్ల స్థలాలను అందించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టుతామని రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కు వచ్చిన సందర్భంగా మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా దారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తుందని దీనిలో భాగంగారాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవ్వటం జరుగుతుం దన్నారు. అదేవిధంగా తన స్వంత ప్రాంతమైన మంథని నియోజక వర్గంలో సైతం అర్హులైన జర్నలిస్టులందరికి నివాసస్థలాలు అందించటానికి తాను తగిన విధంగా చర్యలు తీసుకుంటానని దీనిలో బాగంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుతో పాటు జడ్పీ చైర్మన్ పుట్ట మదుతో మాట్లాడి మంథనిలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మంథని ప్రాంతంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్‌క్లబ్ పక్షాన ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధానకార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కొమురోజు చంద్రమోహన్,మహావాది సతీష్, మోత్కూరి శ్రీనివాస్, పెండ్యాల రాము, తగరం రాజు, కంది కృష్ణారెడ్డి, బాసాని సాగర్, గంధం అంజిబాబు, వొజ్జల శ్రీనివాస్, మాటేటి కుమార్,సురేష్, బండారి సమ్మయ్య, తాటి వ వాసు, ఆశోకన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

పోరాటయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మంథని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి తరం పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య, స్వామి వివేకానంద వర్ధంతి అదేవిధంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణలోని పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయుడని వారు అన్నారు. స్వామి వివేకానంద భారతదేశ విశిష్టతను సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చెప్పిన శాంతిదూత అన్నారు. అదేవిధంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటీష్‌మూకలను తరిమికొట్టి పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోదుడు అని ఇలాంటి మహనీయు ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో



సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు ఎరుకల ప్రవీణ్, మంథని సత్యంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మండలపరిషత్తు కార్యాలయంలో ఆధునీకరణ పనులను ప్రారంభించిన జడ్పీ చైర్మన్

మంథని- ప్రభాతవార్త



మంథని మండల పరిషత్తు కార్యాలయంలో సీనరేజ్ నిధులతో చేపట్టిన ఆదునీకరణ పనులను మంగళవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రారంభించారు. అనంతరం ఎంపిపి కొండ శంకర్ అధ్యక్షతన మండపరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులపైన సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా నాలుగు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపిటిసిలను,ఎంపిపిని, జడ్పీటీసీని జడ్పీ చైర్మన్ పుట్ట మధు సన్మానించారు. అదేవిధంగా ఎంపిపి కొండ శంకర్ దంపతులు జడ్పీ చైర్మన్ పుట్ట మధు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఎంపిడివో రమేశ్‌తో పాటు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో మహనీయుల వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ తొలితరం పోరాటయోదుడు దొడ్డి కొమురయ్య, స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి మాట్లాడుతూ ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ మీర్ అలీఖాన్ నేతృత్వంలో రజాకారులు జనగామ జిల్లాలో 1946-48 వరకు పీడిత ప్రజలపైన జరిగిన హింసను వ్యతిరేకించి రజాకార్లకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య కర్రలు, గొడ్డళ్లు, కత్తులతో దాడులు చేసి తరిమిన చరిత్ర అన్నారు. అదేవిధంగా యువతరానికి స్ఫూర్తిగా తన ప్రసంగాలతో స్వామి వివేకానంద ఉత్తేజాన్ని నింపారని వారికి జీవన తత్వ సిద్ధాంతాన్ని భోధించి సమాజానికి దిశా నిర్దేశం చేశారన్నారు. వివేకానందుని ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, సీనియర్ నాయకులు కొండపాక



సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సాగర్, కాసర్ల సూర్య, గుమ్మడి నవీన్, ఆకుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధన సంఘం నుంచి సభ్యుల తొలగింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడ్డ మల్లారపు కుమార్, మొలుగూరి సదిని తమ సంస్థ నుంచి తొలగిస్తున్నట్లు మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి కైలాసం తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంస్థ కట్టుబాట్లకు విరుద్ధంగా ఇతర సంఘాల నాయకులతో లాలూచిపడి విలువ తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి తీరు సమాజానికి చేటు చేసేదిలా ఉండటంతో సంఘం నుంచి తొలగిస్తున్నట్లు కైలాసం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మహనీయుల ఆశయ సాధన సంఘం ఉపాధ్యక్షులు అలువల శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు కండె కరుణాకర్, జనరల్ సెక్రటరీ స్వామి, నీరుకుల్ల మహేందర్, అలువాల ప్రశాంత్ తదితరులున్నారు.




# నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల బైండోవర్

మంథని - ప్రభాతవార్త



మంథని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ముత్తారం మండలంలో సోమవారం నాటుసారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుకుని తాహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పారుపల్లి నుండి కాల్వశ్రీరాంపూర్ వెళ్లే మార్గంలో రూట్‌వాచ్ నిర్వహించగా ఆటోలో ఇద్దరు వ్యక్తులు ఎదులాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి తిరుపతి, బాల్త రవిందర్‌లు 12లీటర్ల నాటుసారాను తరలిస్తుండగా పట్టుకోవటం జరిగిందన్నారు. వీరిని స్థానిక తాహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ సిఐ వినోద్ రాథోడ్, ఎస్సై సాయిరాం, సిబ్బంది రాజేందర్, హరిష్, నిరంజన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరక్టర్‌గా క్రాంతి ఎన్నిక

మంథని - ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరక్టర్‌గా మంథనికి మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పోతరవేన క్రాంతికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం డిఎఫ్ఓ భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు అందరు ఏకగ్రీవంగా క్రాంతికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చైర్మన్ నర్సయ్య సహకారంతో మత్స్యశాఖను మరింత బలోపేతం చేసి ప్రతి ఒక్క మత్స్యకారునికి తగువిధంగా ప్రభుత్వ ఫలాలు అందించేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. తనపైన నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యువత గంజాయి మత్తుకు బానిసలు కావద్దు

**- చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**- పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రామగుండం కమీ షనరేట్ సిపి రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు డిసిపి గైక్వాడ్ మీడియాతో మాట్లా డుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువత అనేది గంజాయి మత్తుక ఆలవాటు కావద్దని, రాత్రి 11దాటితే యువత మద్యం తాగి రోడ్ల మీద వాహనాలపై తిరుగుతూ గ్రూప్ మీటింగ్‌లు పెడుతూ చట్ట వ్యతిరేక పనులు చేపడితే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి డిసిపి వైభవ్‌గైక్వాడ్ పేర్కొన్నారు. అదేవిధంగా గంజాయి, మాదక ద్రవ్యాలపైన ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌తో జాయింట్ యాక్షన్ తీసుకొని, ఎవరైతే చట్ట వ్యతిరేక పనులు చేపడుతారో వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిసిపి వైభవ్ గైక్వాడ్ హెచ్చరించారు.

# జమ్మికుంటలో ఘనంగా దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలు

**- నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హెచ్‌పి పంప్ సమీపంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77 వ వర్ధంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన దొడ్డి కొమురయ్య చిత్ర



పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ తొలి సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి సారంగం, ఎలగందుల శ్రీహరి, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో కురిసిన భారీ వర్షం

**రైతుల్లో ఆనందం**

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురుస్తాయని భావించిన అన్నదాతలు గత నెల రోజుల క్రితం పత్తి, మొక్కజొన్న విత్తనాలు విత్తి వర్షం కోసం ఎదురుచూస్తు వర్షాభావ పరిస్థితి దాపురిస్తుందన్న సమయంలో భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ఎలాబాకలో గొర్రె కాపరుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిల్లి రవి యాదవ్ మామిడాలపల్లి గ్రామంలో రజక, గొర్రె కాపరుల ఆధ్వర్యంలో మంగళవారం స్వర్గీయ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్, పిల్లి రవి యాదవ్ లు మాట్లాడుతూ... నేటి యువత దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందు సాగాలని అన్నారు.

## తిరుమలకు వెళ్లిన చొప్పదండి హనుమాన్ సాయిభజన మండలి బృందం

చొప్పదండి ప్రభాతవార్త:
తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆహ్వానం మేరకు అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొనడానికి చొప్పదండి హనుమాన్ సాయిభజన మండలి బృందం తిరుమలకు తరలివెళ్లారు. ప్రతి సంవత్సరం మన బృందానికి అవకాశం ఇస్తున్నారని అన్నారు. హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనుటకు భజన మండలి సభ్యులు పిట్టల రఘు, మంచికట్ల విఠల్, గాజుల రాజ్‌కుమార్, దండె రాజశేఖర్, దండె కొమురయ్య, దూస రాము, పూదరి రాములు, పూదరి నారాయణ, గర్శకుర్తి కనుకయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, చిలుకునూరి లక్ష్మీరాజం, గుర్రం రవీందర్ రెడ్డి, దండె ఆనంద్, కటుకం మహేష్, బొద్దుల వెంకటేశం, తదితరులు బయలుదేరారు.



## గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు


**- ఏర్పాటులో ఉద్యమం ఉధృతం చేస్తాం**

**- గర్శకుర్తి మండల సాధన సమితి**



గంగాధర ప్రభాతవార్త:
గర్శకుర్తి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ఉద్యమం ఉధృతం చేస్తామని మండల సాధన సమితి మంగళవారం డిమాండ్ చేసింది. మహనీయుల ఆశయాలతో మహనీయుల బాటలో పార్టీలకు అతీతంగా శాంతియుతంగా గర్శకుర్తి మండల సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 66 రోజులకు చేరుకున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని పురస్కరించుకుని వంటావార్పు కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గర్శకుర్తి గ్రామము, గ్రామానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు మండల కేంద్రంగా ఏర్పాటు చేసేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



గంగాధర ప్రభాతవార్త:
మండల పరిధిలోని చిన్నఆచంపల్లి గ్రామానికి చెందిన బుర్గోజు గణేష్ విద్యుత్ షాక్ ప్రమాదంలో ఇటీవల మరణించాడు. విషయం తెలిసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 20500 వేల రూపాయలు తక్షణ సహాయంక్రింద అందజేశారు. సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులతో కలిసి వారికి మొదటి ప్రాధాన్యతగా బిసి బంధు ద్వారా లక్ష రూపాయలు, డబుల్ బెడ్‌రూమ్ అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎక్స్‌గ్రేషియా ఐదులక్షల రూపాయలు త్వరగా వచ్చేలా హామీ ఇచ్చి ఆదుకుంటామని అన్నారు. విడో పెన్షన్ త్వరగా వచ్చేలా చూస్తామని ఇంకా ఎవరైనా దాతలు వచ్చి సహాయం చేయాలని కోరారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## ఆలయాల అభివృద్ధికి 20 లక్షల నిధుల మంజూరు

**- మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్**



మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలంలో గల పలు దేవాలయాల అభివృద్ధికి రూ. 20 లక్షల నిధులు మంజూరైనట్లు మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ తెలిపారు. వారు మాట్లాడుతూ.... మండలంలోని పలు దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ను కోరగానే ఆయన వెంటనే స్పందించి మండల కేంద్రంలో గల పురాతనమైన శివాలయానికి రూ. 10 లక్షలు, విఆర్‌కె కాలేజీ సమీపంలో గల హనుమాన్ దేవాలయ అభివృద్ధికి రూ. 10 లక్షలు నిధులు టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కాగా ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల - సుదర్శన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన మల్యాల విద్యార్థి

మల్యాల, ప్రభాత వార్త:



సోమవారం విడుదలైన ట్రిబుల్ ఐటి ప్రవేశ ఫలితాలలో మల్యాల మండల కేంద్రం కు చెందిన నక్క ఆరాధ్య బాసర ట్రిబుల్ ఐటి విద్యాలయానికి ఎంపికైనట్లు మల్యాలలోని ప్రభుత్వ బాలికల జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. మల్యాలలోని నక్క సత్యం కూతురైన ఆరాధ్య పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావమైన విద్యాబోధన తో పాటు విద్యార్థి పట్టుదలతో ట్రిపుల్ ఐటి సీటు ఆరాధ్య సాధించడం పట్ల మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మండల విద్యాధికారి శ్రీనివాస్, విద్యా కమిటీ చైర్మన్ ఈశ్వర్ లు అభినందించారు.

## లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శికి సన్మానం

మల్యాల, ప్రభాత వార్త:
జూనియర్ కళాశాల లెక్చరర్ల సంఘం 475 జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్ ను మంగళవారం మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం వర్కింగ్ ప్రెసిడెంట్ గగడం రచన, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కాశవేణి శ్రీనివాస్ లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు లక్ష్మీనారాయణ, మహమ్మద్ నవాజ్, యనమల శ్రీనివాస్, వేనేపల్లి సంధ్య, దమ్మయ్యగారి శ్రీకాంత్, నరేష్, శ్రీధర్, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## పెన్నుతో గీసిన పోలీస్ బాస్ చిత్రం

ప్రభాతవార్త ఇల్లంతకుంట:
ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో ఠాణా దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఫిర్యాదు ఇచ్చేందుకు వచ్చిన మండల కేంద్రానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు సాన అనిల్ కళ్ళ ముందే ఎస్పీ అఖిల్ మహాజన్ చిత్రాన్ని గీసి ఆయనకు బహుకరించి ఔరా అనిపించుకున్నాడు. చిత్రాన్ని చూసిన ఎస్పీ అఖిల్ మహాజన్ ఆనందంతో అనిల్ ఆటోగ్రాఫ్ తీసుకొని, త్వరలోనే సిరిసిల్లాలో తన ప్రతిభను వెలికితీసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ఆయన వెంట రూరల్ సిఐ ఉపేందర్, ఎస్సై రాజేశ్‌లు ఉన్నారు.



### శాతవాహన యూనివర్సిటీ ఫలితాలలో

# విజయదుందుభి మోగించిన జమ్మికుంట డిగ్రీ, పిజీ కళాశాల




**జమ్మికుంట, ప్రభాత వార్త:**
నేడు ప్రకటించిన శాతవాహన యూనివర్సిటీ ఫలితాలలో గాయత్రి డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు విజయ దుందుభీ మోగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ ముష్క వీరరాజు మాట్లాడుతూ.... శాతవాహన యూనివర్సిటీ ఫలితాలలో మా కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అత్యధిక జిపిఏ అత్యధిక పాస్ పర్సెంటేజ్ తో డివిజన్‌లో నెంబర్ వన్‌గా గెలిచిందని విద్యార్థులను కొనియాడారు. అంతేకాక హస్టల్ విద్యార్థులకు తాన స్వీయ పర్యవేక్షణలో స్టడీ అవర్స్ యోగ లాంటివి ఏర్పాటు చేసి విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గేలా ప్రత్యేక శ్రద్ధ కనబరిచామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి మాట్లాడుతూ.... మా కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు చక్కటి ప్రణాళికతో కూడిన విద్యతో పాటు క్యాంపస్ ఇంటర్వ్యూ కండక్ట్ చేసి అనేక మంది విద్యార్థులను మంచి మంచి పేరుగాంచిన కంపెనీలలో ప్లేస్‌మెంట్లు పొందడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థి, విద్యార్థులకు అందుబాటులో కేవలం ఫీజు రియంబర్స్‌మెంట్ తో ఉచిత విద్యను అందజేస్తున్నామని, దీనిని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెమోరండం ఇచ్చి సన్మానించారు. అత్యధిక జిపిఏ సాధించిన మా విద్యార్థులు ఎంపిసిఎస్ విభాగంలో తేజస్వీని 9.1 జిపిఏ, బిజడ్‌సి విభాగంలో ఎం. ప్రణాళిక 8.71 జిపిఏ, బికాంలో బి. శ్రీలేఖ 8.42 జిపిఏ, శ్రీనిధి 8.16 జిపిఏ సాధించారు. వీరితో పాటు అత్యధిక మంది విద్యార్థులకు 8 జిపిఏ కి పైగా మంచి పాస్ పర్సంటేజ్ తో పాసయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కుమార్, కరస్పాండెంట్ వీరరాజు, అధ్యాపకులు అంజి బాబు, రమేష్, సాగర్, చంద్రయ్య, భాస్కర్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మూఢ నమ్మకాలు వీడాలి

**- భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్**



**రామడుగు ప్రభాతవార్త:**
విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థి దశ అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జలజరాణి అద్యక్షతన మంగళవారం విద్య ఆవశ్యకత మూఢ నమ్మకాలు నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూడనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని విద్యార్థి దశలోనే మూడ నమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దయ్యాలు, భూతాలు మంత్రాలు బూటకమని సైన్స్‌ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని విద్యార్థి దశలోని సేవ దృక్పథం పెంపొందించుకుని ఉన్నత చదువులతో మీ తల్లిదండ్రు లక్ష్యాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుపకత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ శాంతికుమార్ సేవలు అభినందనియం



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి పురపాలక సంఘం కమీషనర్ పి. శాంతికుమార్ సేవలు అభినందనియమని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ మేరకు కమీషనర్‌గా శాంతికుమార్ పదవి బాద్యతలు చేపట్టి సంవత్సర కాలం పూర్తైన సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేసిన అనంతరం వారు మాట్లాడారు. అందరి సహకారంతో అభివృద్ధి దిశలో పారదర్శకమైన పాలనను కమీషనర్ అందిస్తున్నారని ఆయనను సన్మానించారు. చొప్పదండి మున్సిపాలిటిని ప్రగతి పథంలో నడిపించడంలో ఆయన పాత్ర కీలకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ మాదూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, చేపూరి హేమ సత్యనారాయణ, రాజన్నల రాజు ప్రణీత, పెరుమాండ్ల మానస గంగయ్యగౌడ్, కొత్తూరి మహేష్, మహేశుని సంధ్య మల్లేశం, కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, దండె జమున క్రిష్ణ, మున్సిపల్ మేనేజర్ బి. ప్రశాంత్‌కుమార్, కె. శ్రీదర్ రెడ్డి, టి. రవీందర్, ఎన్నం విజయ, ఎం. రాజయ్య, టి. లలిత, వార్డు అధికారులు కె. లక్ష్మయ్య, ఎం సుధాకర్, ఆర్ కొమురయ్య, ఎన్. మహేష్, దరమ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడమే లక్ష్యం



**గంగాధర ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధరలో వొడ్నాల యుగ్నేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా మాట్లాడుతూ గంగాధర మండల మధురనగర్ గ్రామానికి చెందిన వొడ్నాల యుగ్నేష్ 50 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనియమని అన్నారు. ఏఐసిసి అధినేత రాహుల్ గాంధీ, టిపిసిసి అద్యక్షుడు రెవంత్ రెడ్డి ఆద్వర్యంలో దేశం రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలోచేరినట్లు యగ్నేష్ తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామని అన్నారు. టిపిసిసి అధికార ప్రతినిది మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రానున్న అసెంబ్లి ఎన్నికల్లో టిపిసిసి అద్యక్షుడు రెవంత్ రెడ్డి ఆద్వర్యంలో అదికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రెండు మూడు రోజుల్లో చొప్పదండి నియోజక వర్గం లోని ఆరు మండలాల్లో వివిధ రాజకీయ పార్టీ నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ




**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణంలోని హరికిషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో పాల్గొని జిల్లా స్థాయి ప్రథమ బహుమతిని పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. కరుణ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్‌లోని దన్గర్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌బిఐ క్విజ్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ పోటీలలో విద్యార్థులు సిరిపురం సంతోష్, ఆశ్విన్‌కుమార్‌లు పాల్గొని జిల్లా స్థాయి ప్రథమ బహుమతి కైవసం చేసుకోగా వారికి పదివేల నగదును బహుకరించారు. వీరు జూలై 10న రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ రభియ భషిరి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## చొప్పదండి మండలస్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
చొప్పదండి మండల స్థాయి క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపిక పోటీలను మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల మైదానంలో ప్రారంభించారు. ఈ ఎంపిక పోటీలకు ముఖ్య అథితిగా జడ్పీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణ హాజరై విద్యార్థులను పరిచయం చేసుకుని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని అన్నారు. క్రీడల్లో రాణించినవారు భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. విద్యార్థులు మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. మండల కన్వీనర్ కోమురోజు కృష్ణ మాట్లాడుతూ రెండు రోజులపాటు మండల స్థాయిలో 4వ, 5వ తరగతిలకు పోటీలను నిర్వహించి ప్రదివించాటే విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వ్యాయమ ఉపాధ్యా యులు ఎం. చంద్రశేఖర్, రాజ్‌కుమార్, వి. సూర్యప్రకాష్, డి. సత్యానంద్, రజని, స్వప్న, సంతోష్, సిఆర్‌పి శ్రీనివాస్, అశోక్, పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణ రైతంగా సాయుద పోరాట యోదుడు దొడ్డి కొమురయ్య కురుమ 77వ వర్ధంతి వేడుకలను చొప్పదండి కుర్మ కుల నాయకులు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. దొడ్డి కొమురయ్య కురుమ వర్ధంతి, జయంతి వేడుకలను ప్రభుత్వమే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంకుపై ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, గుంటి మల్లయ్య, బైర తిరుపతి, రాజన్నల శంకర్, గుంటి రాజమల్లు, బైర వీరేశం, దాసరి గొండ రవి, 8వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, కురుమ యువ చైతన్య సమితి నాయకులు రాజన్నల తిరుపతి, బైర కనుకయ్య, నిట్టు శ్రీనివాస్, జిట్ట కుమార్, కుల యువకులు నిట్ట సాగర్, రాజన్నల వంశీ, సంతోష్, పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

## - అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, తెలంగాణకు హరితహారం, బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయం, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శ్మశాన వాటికకు తప్పనిసరిగా నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో దాదాపు 41 శ్మశాన వాటికల్లో నీటి, విద్యుత్ సరఫరా కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పరిస్థితుల ప్రకారం నీటి, విద్యుత్ సరఫరా కల్పించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. జిల్లాలోని 98 గ్రామ పంయాయతీలలో నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. జులై 10 నాటికి ప్రతి మండలంలోని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు వారి పరిధిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల వద్ద, మన ఊరు మన బడి పాఠశాల పనుల వద్ద, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణ పనుల వద్ద స్థితిగతులను తెలుపుతూ ఫొటో తీసి అందించాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన పంచాయతీ భవన నిర్మాణ పనులు రెండు, మూడు నెలల్లో పూర్తయ్యే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణకు హితహారం కింద జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 9లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు తయారు చేశామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కింద లేబర్ టర్న్ అవుట్ పెంచి హరితహారం మొక్కలు నాటేందుకు వీలుగా గుంతల తవ్వకం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం కార్పొరేషన్ పరిధి నిర్దేశించిన లక్ష్యం మేరకు హరితహారం కింద మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు యువకులు దుర్మరణం

## ఉపాధి నిమిత్తం పనికి వెళ్ళి వచ్చే మార్గంలో జరిగిన సంఘటన

## మూడు మృతదేహాలతో శోక సంద్రమైన రామంచ గ్రామం





చిగురుమామిడి, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జి సమీపంలో మంగళవారం రోజున అర్ధరాత్రి సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు శివరాత్రి ఆంజనేయులు (23), గుడిపెల్లి అరవింద్ (21), శివరాత్రి సంపత్(20)లు దుర్మరణం చెందారు. స్థానికులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి పని నిమిత్తం వెళ్ళిన ముగ్గురు యువకులు రాత్రి సమయంలో పని ముగించుకొని బైక్‌పై ఇంటికి బయలుదేరి వస్తుండగా రేణిగుంట బ్రిడ్జి సమీపంలో రాంగ్‌రూట్‌లో వచ్చిన ఇసుక ట్రాక్టర్ వెనక నుండి బైక్‌ను బలంగా ఢీ కొట్టడంతో ముగ్గురు యువకులు ఎగిరి రోడ్డు డివైడర్‌పై పడటంతో యువకుల్లో ఒక్కరు అక్కడికక్కడే ప్రాణాలు విడవగా, చికిత్స నిమిత్తం మిగిలిన ఇద్దరిని అస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరొకరు, అస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంకో యువకుడు చనిపోయినట్లు వారు తెలిపారు. అతి వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టడం వల్లనే తమ పిల్లలు మరణించినట్లు మృతుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మృతులు ముగ్గురు ఒకే గ్రామానికి చెందిన వారు కావడంతో గ్రామం శోకసంద్రమైంది. విచ్చలవిడిగా, నిబంధనలు బేఖాతర్ చేస్తూ, వేళాపాళ పాటించకుండా, కొంతమంది ప్రముఖల సహాయ సహకారాలతో జోరుగా ఇసుక వ్యాపారం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, ముగ్గురు మృతుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని మృతుల కుటుంబాలు కోరుతున్నాయి.

# తాళం వేసి ఉన్న ఇండ్లలో, పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాల

## దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురు నిందితుల అరెస్ట్

## - వివరాలను వెల్లడించిన పెద్దపల్లి డిసిపి - జల్సాల కోసం చోరీలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తాళం వేసి ఉన్న ఇండ్లలో, పార్కింగ్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడ్డ ముగ్గురు నిందితులను ఎన్టీపీసీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు ఎన్టీపీసీపోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత పరిధికి చెందిన కొండ రాజేష్, బండారి శివ కోటేశ్వర్ రావు, గుర్రాల గంగాధరలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 47.5 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు, దీని విలువ సుమారు 1.55లక్షల రూపాయలు ఉంటుందనితెలిపారు. ఈ నెల 3న గౌతమీనగర్‌లోని జాకీర్ అనే వ్యక్తి ఇంట్లో వీరు చోరీకి పాల్పడ్డారని, ఈ మేరకు బాధితుని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని ఎన్టీపీసీ పోలీసులు ప్రత్యేక టీంగా ఏర్పడిని వీరిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. ఈక్రమంలో సిసి కెమరాల ఫుటేజ్‌లను పరిశీలించగా, చోరీకి పాల్పడ్డ వారిలో ఇది వరకు పలు కేసులలో నిందితునిగా ఉన్న కొండ రాజేష్‌గా నిర్ధారించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు పక్కా సమాచారంతో మంగళవారం రోజున ఒంటి గంట ప్రాంతంలో ఎన్టీపీసీ వైన్ షాప్ వద్ద అతన్ని పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. అతను ఇచ్చిన సమాచారంతో బండారి శివ కోటేశ్వర్ రావు, గుర్రాల గంగాధర్‌ను అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. జల్సాల కోసం రాజేష్, శివ కోటేశ్వర్ రావు దొంగతనాలకు పాల్పడగా, దొంగించిన సొత్తు గంగాధర్ అమ్మేవాడని, తద్వారా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసుకునే వారని తెలిపారు. వీరిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. నిందులపై ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులున్నాయని తెలిపారు. నిందితులను పట్టుకోవడం చాకచక్యంగా వ్యవహరించిన రామగుండం సిఐ చంద్రశేఖర్ గౌడ్, గోదావరిఖని వన్‌టౌన్ 2వ సిఐ ఎన్.ప్రసాద్ రావు, ఎన్టీపీసీ ఎస్ఐ జీవన్‌ను డిసిపి అభినందించారు.

# వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన పాతకుల రమ్య 26 అని యువతి పొలం వద్ద గడ్డి మందు సేవించి మృతి చెందినట్లు జూలపల్లి ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మృతురాలికి పాతకుల నరేష్‌తో 11 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగిందని పిల్లలు పుట్టకపో వడంతో శారీరంగా మానసి కంగా వేధించడంతో మనస్థాపానికి గురై సోమవారం పొలం వద్ద మందు సేవించగా కుటుంబ సభ్యులు గ్రహించి కరీంనగర్ ఆసుపత్రికి చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. మృతురాలు చెల్లెలు గొర్రె కోమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోస్టల్ శాఖ ఇన్సూరెన్స్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలని

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మంలంలోని పెగడపల్లి గ్రామంలో పోస్టల్ శాఖ తరపున చేపడుతున్న జనరల్ ఇన్సూరెన్స్ నమోదు ప్రక్రియను పెద్దపల్లి పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్‌గౌడ్ పరిశీలించారు. పోస్టల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోస్టర్ శాఖ ద్వారా జర్నల్ ఇన్సూరెన్స్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 15 రోజులుగా సుల్తానాబాద్,ఓదెల,కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ నమోదు ప్రక్రియ చేపడుతున్నామన్నారు. 399,396 రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగే మరణిస్తే 10 లక్షల భీమా వర్తిస్తుందన్నారు. పెద్దపల్లి సబ్ డివిజన్ ఇప్పటికే 2000 పైగా జనరల్ ఇన్సూరెన్స్‌లో నమోదు చేసి తెలంగాణలోనే పెద్దపల్లి సబ్ డిబిజన్ ముందు స్థానంలో నిలిచిందన్నారు. సుల్తానాబాద్,ఓదెల,కాల్వశ్రీరాంపూర్ మండలాల ప్రజలు జనరల్ ఇన్సూరెన్స్ వినియోగంచుకొని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి రత్నం,కోటి,అభి పోస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక గొర్రెల పెంపకం సంఘం అధ్యక్షుడు కొమ్ము మోహన్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నికైంది. శ్రీనివాస్‌నగర్ గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడిగా కొమ్ము మోహన్‌ను ఎన్నుకున్నారు. సంఘం కార్యదర్శిగా మొండి మహేష్, డైరెక్టర్లు కాల్వ కుమార్, పులగాని ఐలయ్య, రేషవేని తిరుపతి, వేల్పుల చిలకమ్మ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సీనియర్ ఇన్స్‌పెక్టర్ టి.ప్రసన్న తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన సంఘం సభులు కొమ్ము మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ జాయింట్ సెక్రటరిగా చెప్యాల శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన చెప్యాల శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరిగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ ప్రభాత వార్తకు మంగళవాకం రోజున తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్‌లోని దోమలగూడ జీసీపీఏ ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర త్రోబాల్ సర్వసభ్య సమావేశంలో నిర్వహించిన అసోసియేట్ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా హర్షవర్ధన్, ప్రదాన కార్యదర్శిగా కృష్ణారెడ్డి, కోశాధికారిగా జమీల్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. గ్రామీణ స్థాయికి త్రోబాల్ క్రీడను తీసుకెవెళ్ళే విధంగా నూతనంగా ఎనిన్నకైన వారందరూ పనిచేయాలని, అదే విధంగా ప్రతి పాఠశాల స్టేడియంలో త్రోబాల్ ఆడే విధంగా అసోసియేట్ తరుపున తగిన చర్యలు తీసుకుంటామని నూతన కమిటీ అధ్యక్షులు తెలిపారు. తనను జాయింట్ సెక్రటరిగా ఎన్నుకున్నందకు రాష్ట్ర కమిటీకి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. చిగురుమామిడి మండలం నుండి త్రోబాల్ రాష్ట్ర స్థాయిలో నియామకం అయిన సందర్భంగా మండలంలో మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీనివాస్‌ను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

# సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మెట్‌పల్లి డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఘనంగా మంగళవారం నిర్వహించారు. కాగా మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద దొడ్డి కొమురయ్య విగ్రహానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే కురు మ సంఘం అధ్యక్షుడు కోట రమేష్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ కొరకు తన ప్రాణంను త్యాగం చేసిన తెలంగాణ మొదటి వ్యక్తిగా పేరు చరిత్రలో నిలిచిపోయిందని అది ఆయన త్యాగానికే ప్రతిరూపం తెలంగాణ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు కోట రమేష్, ఉపాధ్యక్షుడు కోరె రమేష్, ఎంపిపి మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు ఒజ్జల బుచ్చిరెడ్డి, కోట చిన్న సాయన్న, గడ్డం మల్లేష్, కోరె రవి, కావర్య అంజయ్య, నడ్పి సాయన్న, మధు, చందు, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

తెలంగాణ సాయుధపోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని కొమురయ్య విగ్రహానికి కా ంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం మంగళవారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఆలు పెరుగని పోరాటం చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,



యూత్ అధ్యక్షుడు జెట్టి లింగం, కంబ శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. కొమురయ్య విగ్రహంను ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గంగ మల్లయ్య, అంజయ్య, భూమేష్, మురళి, మహేష్, చందు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మనోవేదనకు గురై వ్యక్తి ఆత్మహత్య

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామానికి చెందిన చెట్‌పల్లి శంకర్(36) మంగళవారం వేకువజామున ఇంటి ఆవరణలో గల మామిడి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మల్లాపూర్‌ఎస్సై నవీన్ తెలిపారు. గత ఐదేళ్ల నుండి ఆరోగ్యం బాగా లేక వైద్యం నిమిత్తం ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఆరోగ్యం కుదుట పడకపోవడంతో శంకర్ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గల్ఫ్ జెఎసి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామంలో గల్ఫ్ జెఎసి ఆధ్వర్యంలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై జెఎసి బృందం పర్యటించి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన వారిని కలిసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు గల్ఫ్ జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గల్ఫ్ కార్మికులను యంత్రాలుగా వాడుకుంటున్నారాని కార్మికులు చేమటోడ్చిన పైసాను వేల కోట్ల రూ.లను ఆశిస్తున్నారే తప్ప కార్మికుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదా అని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గల్ఫ్ కార్మికులంతా ఒకే జెండా ఒకే ఆజెండాగా కలిసి కట్టుగా గల్ఫ్ సమస్యలపై పరిష్కారానికై పోరాడాలిసిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర ప్రభుత్వం రూ.500కోట్లతో గల్ఫ్ సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంచారి విజయ్, ఒడ్నల భూమయ్య, మార్గం అనిల్‌కుమార్, దండే సంజీవ్, దొడ లింగారెడ్డి, గల్ఫ్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా జువ్వాడి నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కోరుట్ల కాం గ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని కాంగ్రెస్ శ్రేణులు పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కంటి వైద్య నిపుణుడు డా.బెజ్జారపు శ్రీనివాస్, డా.జయప్రకాష్‌రెడ్డి(ఎండి)లు పట్టణంలోని సాయిశ్రీనివాస ఆసుపత్రిలో

ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించి వంద మంది పెషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరంనిర్వహించారు. అనంతరం పెషెంట్లకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంప్రసాద్, కంబ సురేష్, నరేష్, ఉదయ్, సోమిడి శివ, సోమిడి ప్రణీత్, శ్రీధర్, ప్రసాద్, ప్రశాంత్, వైద్య సిబ్బంది డా.లక్ష్మణ్, ప్రశాంత్, సాగర్, సుజాత, నిరోషా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.ఆహర ప్యాకెట్ల పంపిణీ...కోరుట్ల కాం గ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు పుట్టినరోజును పురస్కరించుకుని కాంగ్రెస్ యూత్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో పట్టణంలో పేదలకు, వృద్దులకు, పిల్లలకు ఆహార ప్యాకెట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.వెంపేట్‌లో...కోరుట్ల కాం గ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు పుట్టినరోజును



పురస్కరించుకుని మండలంలోని వెంపేట్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంగళవారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, అల్లూరి సురేంధర్‌రెడ్డి, బద్దం స్వామిరెడ్డి, ఎలాల బాపురెడ్డి, మ్యాదరి భూమయ్య, మామిడి మహేశ్వర్‌రెడ్డి, నల్ల ప్రభాకర్, యూత్ శివకుమార్, మగ్గిడి నందు, బింగి సాయికిరన్, తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్‌లో...

కోరుట్ల కాం గ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నరి ్సంగరావు పుట్టినరోజును పురస్కరించుకుని మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపూర్ గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కల్వశ్రీరాంపూర్-గంగారం ప్రధాన రహదారి ద్విచక్ర వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొని పెగడపల్లి గ్రామానికి చెందిన బస్వపత్రి సంతోష్(26) అనే యువకుడు మృతి చెందాడు. పోలీసులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి జస్వపత్రి సంతోష్ కల్వశ్రీరాంపూర్ నుంచి పెగడపల్లికి వెళ్లుండగా ఏపి15ఎల్ 9917 గల ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తు చెట్టును ఢీకొన్ని రహదారి పక్కన ఉన్న కందకంలోని ముండ్ల పొదల్లో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వశ్రీరాంపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు ధర్యాప్తు చేస్తున్నారు.మృతుని జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి,పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి సుజత రమేష్‌లు పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చేరు. మృతునికి తండ్రి సదానందం తల్లి సరస్వతి తమ్ముడు ప్రశాంత్ ఉన్నారు.సంతోష్ మృతితో కుటుంబ సభ్యుల రోధనలు విన్నంటాయి.

## మున్సిపాల్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మున్సిపాల్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్స న్ పోతరాజు రజిని రాజశేఖర్ మాట్లాడుతూ విసునూరు గడీల దొరలకు వ్యతిరేకంగా ఉద్యమించిన దిశాలి, నైజాం దొరల తూటాలకు నేలరాలిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, శ్రీలత, సరిత, మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం జిల్లా కమిటీ చైర్మన్‌గా పులిపాక నరసయ్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



ముదిరాజ్ సంఘం జిల్లా కమిటీ చైర్మన్‌గా పులిపాక నరసయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన నరసయ్యను మంగళవారం ముదిరాజ్ మహాసభ జూలపల్లి మండల అధ్యక్షుడు జెట్టి సతీష్ గజమాలతో సత్కరించారు. ఈయన వెంట జిల్లా కమిటీ డైరెక్టర్ కనకయ్య,ముదిరాజ్ మహాసభ మండల ఎలిగేడు మండల అధ్యక్షుడు రాయినవేని శ్రీనివాస్,కనకయ్య,సంపత్,చొప్పరి రవి,జంగం రమేష్,దేవయ్య,శ్రీనివాస్,మొండయ్యలతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమ్మురయ్యకు నివాళులర్పించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలర్పించిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77 వ వర్ధంతి సందర్భంగా జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం నిజాం అరాచకాలపై తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను తెలంగాణ యువత తెలుసుకోవాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దేశముకులకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య జయంతిని వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో కురమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కప్పు బీరయ్య,జిల్లా అధ్యక్షుడు పొట్యాల మల్లేశం,సర్పంచి ఈర్ల మల్లేశం,ఎంపీటీసీ దండే కొమురయ్య,సాయినాథ్,రవి,సతీష్,శ్రీనివాస్,నరసయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సంఘ భవన స్థలం కేటాయింపునకు మంత్రి సానుకూలం

## - పరిశీలించాలని కలెక్టర్‌కు తక్షణ ఆదేశం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతీయ జీవిత భీమా సంస్థ ఎజెంట్ల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయింపునకు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సానుకూలత వ్యక్తం చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారంతో మంగళవారం జగిత్యాల బ్రాంచ్ అధ్యక్షులు ఎ. వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి పాదం ఐలయ్య, కోశాధికారి జున్ను మల్లయ్య ఆధ్వర్యంలో పలువురు ఎజెంట్లు కలెక్టరేట్ కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిశారు. బ్రాంచ్ పరిధిలో వెయ్యి మందికిపైగా ఎజెంట్లు పనిచేస్తున్నారని, వారందరికి ఒక వేదికగా ఎజెంట్ల సంఘ సంక్షేమ భవనానికి స్థలం కేటాయించాలని లియాఫీ నాయకులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే ఏజెంట్ల సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను ఆదేశించారు. ఎల్ఐసి ఎజెంట్ల సంక్షేమ సంఘ భవన స్థలం కేటాయింపునకు సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ఏజెంట్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేతో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, ఎల్ఐసి ఎజెంట్లు పాల్గొన్నారు.

# రాణా దివస్‌తో సమస్యల పరిష్కారం

## - రాజన్న సిరిసిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ప్రభాతవార్త ఇల్లంతకుంట:** ప్రజల సమస్యల పరిష్కారం కోసమే రాణా దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని రాజన్న సిరిసిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం రోజున ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రాణా దివస్‌లో ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి తన కార్యాలయానికి రాలేని వారి కోసం, ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలలోని ఒక పోలీస్ స్టేషన్‌లో రాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, గ్రామాల్లో నెలకొన్న ఆయా సమస్యలను పరిష్కరించడమే రాణా దివస్ లక్ష్యమన్నారు. క్రిమినల్ సమస్య ఉన్న ఫిర్యాదులలో ఎఫ్ఆర్ఐ నమోదు చేయాలని అధికారులను ఆదేశించామని, సివిల్ సమస్యకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టులో పరిష్కరించుకోవాలని దానికోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం 56 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్లా రూరల్ సిఐ బి.ఉపేందర్, ఎస్సై కె.రాజేష్ పాల్గొన్నారు.

# సింగరేణికి గుండె కాయ లాంటి ఓసిపి 3లో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

## - జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణికి గుండె కాయ లాంటి ఓసిపి 3లో ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురవయ్య అన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్ వద్ద మొదటి బదిలీ ఉద్యోగులకు రక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సేఫ్టీ జిఎం కార్పొరేట్ గురవయ్య, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.సాంబయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గించుటకు, సురక్షితమైన పని విధానాలు, రక్షణ సూత్రాల అమలు, రక్షణ పరికరాలు ధరించడం, సేఫ్టీ మెనేజ్మెంట్ ప్లాన్ అమలు తదితర రక్షణ పరమైన బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి కర్తవ్య నిర్వహణలో పాటించాల్సిన రక్షణ సూత్రాలు తప్పకుండా పాటిస్తూ, రక్షణ అనేది ఇంటి నుంచి బయటు దేరే టప్పటి నుంచి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫీషియేటింగ్ ఎస్ఓటూజిఎం బచ్చ రవీందర్, ఓసిపి 3 మెనేజర్ డి.రమేష్, సేఫ్టీ అధికారి భరత్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సంక్షేమాధికారి సురేందర్, ఫిట్ సెక్రటరీ కొంగ రవీందర్, చర్చల కమిటీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, అన్ని ట్రేడ్ యూనియన్‌ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.











# విజయవంతంగా ముగిసిన ఈవిఎంల మొదటి స్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సి)

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండేలా చేపట్టిన ఈవీఎంల మొదటిస్థాయి తనిఖీ(ఎఫ్ఎల్‌సి) కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోడౌన్‌లో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్‌సి మంగళవారం చివరిరోజు కావడంతో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎఫ్ఎల్‌సి ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్యా ముందస్తుగా సిద్ధంగా ఉండేలా జూన్ 22 నుండి జూలై 4 వరకు ఎఫ్ఎల్‌సిని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్, కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, ఎలక్షన్ డిటి తహసీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిఆర్ఎస్ సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ ఎం.మోహన్, బీజేపీ రమణారెడ్డి, బిఎస్పి జి.అనిల్‌కుమార్, ఎంఐఎం అమీన్, టిడిపి ఎర్రవెల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులపై జరుగుతున్న అకృత్యాలను ఎదురించి పోరాడి అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గిరిమా అగర్వాల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులపై జరుగుతున్న అకృత్యాలను నిర్భయంగా ఎదురిస్తూ జరిపిన పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని అన్నారు. నాటి త్యాగధనుల కృషి ఫలాలతో తెలంగాణలో జీవనప్రమాణాలు పునరుజ్జీవం పోసుకుని కొత్తవెలుగులతో సబ్బండ వర్గాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. అనాటి దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవోద్యమం వైపుగా కొనసాగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, గొల్ల, కురుమ సంఘ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









